WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 15 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 106
పేజీలు: 08 | వెల: రూ.2:00



## కంచ గచ్చిబౌలి భూముల వివాదం

సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు

న్యూఢిల్లీ,ఏప్రిల్14(సాక్ష్యం):
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా

మిగతా 2 లో..



## మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం

రాజ్ కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాలలో తనిఖీలు

హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):
వైకాపా హయాంలో ఏపిలో జరిగిన మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరపున అన్నీ తానై వ్యవహరించారనే అభియోగాలు ఎదుర్కొంటు-న్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి చెందిన ఇళ్లు,

మిగతా 2 లో..

# భూ వివాదాలకు చెక్

## ధరణి స్థానంలో భూభారతి

- ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు
- జూన్ 2నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి
- సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం
- కొత్త పోర్టల్ ప్రారంభించిన సీఎం రేవంత్
- ధరణి ఓ పీడకల లాంటిదని సీఎం విమర్శలు
- భూ భారతిపై అవగాహన పెంచుకోండి
- చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే
- కలెక్టర్లతో సమావేశంలో సీఎం రేవంత్ స్పష్టం

హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):ఽ
ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి

మిగతా 2 లో..

### ఇచ్చిన హామీ మేరకు భూభారతి పోర్టల్

అన్ని రాష్ట్రాల్లో చట్టాలను అధ్యయనం చేసి రూపొందించాం

దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి

అందుకే దానిని బంగాళాఖాతంలో విసిరేసాం

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

తెలంగాణలో ఇది చారిత్రాత్మకరోజు

భూభారతి ప్రారంభంపై డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):
గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. 'భూ భారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని ఆరోపించారు. ధరణి అరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తెచ్చాం. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని

మిగతా 2 లో..



## నేడు సీఎం రేవంత్ అధ్యక్షతన సీఎల్పీ భేటీ

ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేయనున్న రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):
ఈ నెల 15న మంగళవారం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ-ఎస్టీ వర్గీకరణపై చర్చ ఉండనుంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్‌లు సమాచారమిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రాధాన్యం సంతరించుకున్న సందర్భంలో కాంగ్రెస్ శాసనసభ పక్షం కీలక సమావేశం జరపడం కీలకంగా మారింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ శాసనపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించనున్నారు.



మిగతా 2 లో..



# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

- వర్గీకరణ అమలుచేస్తూ ఉత్తర్వులు
- ఎన్నో ఏండ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలసి సీఎం రేవంత్ ఉత్తర్వులు
- ఎస్సీ వర్గాకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ
- మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి
- అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి
- పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన సీఎం

హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):
తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక

మిగతా 3 లో..

## గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్‌కు రక్షణ

ముసాయిదా బిల్లు రూపకల్పనకు సీఎం ఆదేశం

ప్రజావాణి సమస్యలు సత్వర పరిష్కారం

అధికారులకు సూచించిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):
గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్ వర్కర్స్' కు మేడే సందర్భంగా ప్రభుత్వం శుభవార్త అందించబోతోంది. వారి రక్షణకు చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలని కార్మిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా బిల్లు రూపొందించాలన్నారు. గిగ్ వర్కర్ల భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వారికి బీమా, ఇతర హక్కులు కల్పించేలా బిల్లు ఉండాలన్నారు. బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టాలని.. ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని సీఎం ఆదేశించారు. సూచనలను తీసుకొని, వాటిని పరిశీలించి తుది ముసాయిదాను

## గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

- జంతువులను కూడా చంపలేదు
- తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి
- మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్ఇపకొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు.

మిగతా 2 లో..

## సన్నబియ్యంతో ఊరంతా పండగ

- వచ్చిన బియ్యంతో వండి వార్చిన ఇల్లాలు
- అందరికీ కడుపారా భోజనం పెట్టిన లక్ష్మి
- సిద్దిపేట జిల్లా ఘటనపై సీఎం రేవంత్ ఆనందం
- ఇల్లాలు లక్ష్మిని అభినందిస్తూ ట్వీట్

హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):
ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో సంతోషంలో ఓ ఇల్లాలు తన చుట్టుపక్కల వారికి బంతి భోజనం పెట్టి ఆనందాన్ని ప్రకటించింది. ఇది కాస్తా సిఎం రేవంత్ దృష్టిలో పడడంతో ఆయన ఆ ఇల్లాలును అబినందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీ అమల్లోకి వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి

మిగతా 3 లో..




# పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

- మేం రక్షణకు పాటుపడుతుంటే.. వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- అంబేద్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ



చండీఘడ్,ఏప్రిల్14(సాక్ష్యం):
అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

మిగతా 3 లో..

## పటిష్ట రాజ్యాంగానికి పునాదివేసిన అంబేడ్కర్

- ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
- అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం
- దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):
కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్దపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా..

మిగతా 3 లో..



# సంపాదకీయం

## అంబేడ్కర్ ఆశయాలకు తూట్లు !

అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమానతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లానుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మోహాన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబందు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా.. ఓహో అంటూ కాలం గడుపు తున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేడ్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేడ్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం. కులరహిత సమాజం సాధించగలం.

## గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

మొదటిపేజీ తరువాయి..

కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందంటూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీ-ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భూ వివాదాలకు చెక్

మొదటిపేజీ తరువాయి..

,మేయర్ గద్వాల విజయలక్ష్మీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాతుతూ.. ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్‌ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలుగా కనిపించారా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫళంగా తొలగించి.. ధరణి పోర్టల్ తీసుకొచ్చారని.. ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి అన్ని వివరాలను పొందుపరిచిందనిఅన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్లు భూముల కోసమే పోరాటం జరిగిందని.. నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు.
పాదయాత్ర సమయంలో రాష్ట్రంలోని భూసమస్యలు తెలుసుకున్నానని.. అప్పుడే ధరణి స్థానంలో కొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని అనాడే చెప్పాం.. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసేసి దాని స్థానంలో భూభారతి తీసుకొచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో భూచట్టాలను పరిశీలించాకే భూభారతి చట్టం రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకున్నాకే దీనిని ప్రారంభించామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా 4 మండలాలను తీసుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే రెవెన్యూ సిబ్బంది ముఖ్యం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం 100 శాతం నమ్ముతుందని పేర్కొన్నారు. తాము చేసే తప్పులకు రెవెన్యూ సిబ్బందిని బలి చేసే సంస్కృతికి మేం వ్యతిరేకమని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖను ఎలా దూషించారో చూశాం. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవమని అన్నారు. 69 లక్షల మందికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ రెండు కళ్లలాంటివన్నారు. మనుషులకు



ఆధార్ మాదిరిగా భూములకు భూదార్ అని అన్నారు. భూమి హద్దులు నిర్ణయించేంది రెవెన్యూ సిబ్బందేనని.. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రెవెన్యూ సిబ్బంది చూసుకోవాలని సూచించారు. రైతులు పిలిచి భోజనం పెట్టి మాట్లాడేలా రెవెన్యూ సిబ్బంది తీరు ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి మండలంలో పర్యటించాల్సిదేనన్నారు. ఇకపోతే ప్రయోగాత్మకంగా 3 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగు మార్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు.
ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఎప్పటికప్పుడు పోర్టల్‌ను అప్‌డేట్ చేయనున్నారు. 566 రైతువేదికలలో భూ భారతి పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు. భూ భారతి అమలుకు పైలట్ ప్రాజెక్ట్ గా నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇన్నాళ్లు ధరణి పోర్టల్‌లో జరిగిన వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు.. ఇకపై భూభారతి పోర్టల్‌లోనే జరగనున్నాయి. గతంలో ధరణి తీసుకొచ్చిన సమయంలో భూముల లావాదేవీలకు కొన్నిరోజుల పాటు ఆటంకం ఏర్పడగా, ఈసారి అలాంటి ఇబ్బందులేవీ లేకుండా ప్లాన్ చేశారు. ధరణిలో ఎలాంటి సేవలు అందాయో, ఇప్పుడు అవన్నీ భూభారతిలోనూ యథావిధిగా అందనున్నాయి. భూములకు సంబంధించి తాజా సమాచారం అలాగే ఉండనుంది. ఎలాంటి మార్పులు ఉండవు. అయితే రైతులకు అర్థమయ్యేలా ఇంతకుముందు ఉన్న 33 మాడ్యుల్స్‌ను ఆరుకు కుదించారు. యూజర్ ఫ్రెండ్లీగా వెబ్ పోర్టల్‌ను తీసుకురావడమే కాకుండా ఇతర టెక్నికల్ సమస్యలను తొలగించారు. భూభారతి చట్టాన్ని పోయినేడాది డిసెంబర్‌లో ప్రభుత్వం తీసుకొచ్చింది. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన గైడ్‌లైన్స్ రెడీ చేసి, ఏప్రిల్ 14 నుంచి దశలవారీగా అమలు÷-లోకి తీసుకుని వచ్చింది. చట్టంలోని అన్ని అంశాలను ఒకేసారి అమలు చేస్తే మళ్లీ సమస్యలు వచ్చే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వం.. ఒక్కొక్కటిగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ చట్టంలో మొత్తం 23 అంశాలు ఉన్నాయి. ప్రతి సెక్షన్ అత్యంత కీలకంగా ఉంది. ప్రతిదీ వెబ్ పోర్టల్‌కు లింక్ చేయాల్సి ఉంటుంది. దీంతో ముందుగా సులువుగా ఉన్న వాటన్నింటినీ అమలు చేయనున్నారు. ఆ తర్వాత టెక్నాలజీని జోడించి, ఒక్కోదాన్ని అమలు చేసుకుంటూ వెళ్లనున్నారు. ఇప్పుడైతే రాష్ట్రవ్యాప్తంగా పోర్టల్ అందుబాటు-లోకి వస్తుంది. ఇకపై అందులోనే భూముల కొనుగోళ్లు, అమ్మకాలు జరుగుతాయి.. అయితే భూభారతి చట్టం అమలు, పోర్టల్ నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా? అనేది తెలుసుకునేందుకు మూడు మండలాల్లో అధ్యయనం చేయనున్నారు. ఇందుకోసం నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్ రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మండలాల్లో వంద శాతం భూసమస్యలను పరిష్కరించే విధంగా ముందుకెళ్తున్నది. ఇంతకుముందు ధరణిలా కాకుండా రైతులు తమ భూమి వివరాలను తేలిగ్గా తెలుసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారు. భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోండి.. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు.. జిల్లాలోని ప్రతీ మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందే.. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలి.. ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి..ప్రతీ నియోజకవర్గానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలి.. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని సూచించారు. తాగునీటి సరఫరా విషయంలో జిల్లాల్లో వేసవి యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలి.. నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించండి.. ఎక్కడా తాగు నీటి సమస్య రాకూడదు.. ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండని అధికారులను ఆదేశించారు.

## ఇచ్చిన హామీ మేరకు భూభారతి పోర్టల్

మొదటిపేజీ తరువాయి..

పక్కన పడేశాం. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశాం. వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమ చట్టం రూపొందించాం. హరీశ్‌రావు వంటి నేతల సూచనలు కూడా స్వీకరించాం. ముసాయిదాను మేధావులు, రైతుల ముందు పెట్టామని పొంగులేటి తెలిపారు. దొరల కోసం నాడు కేసీఆర్ ధరణి తెచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ధరణితో సామాన్యులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆనాటి దొరలు తెచ్చిన చట్టం వారి స్వార్థం కోసం తెచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్నం..వేశామన్నారు. ధరణితో కంటిమీద కుణుకులేకుండా చేశారన్నారు. కేసీఆర్ పేరుకు ధరణి చట్టం తెచ్చారు కానీ రూల్స్ లేవన్నారు. దొరకు తెల్లవారుజామున ఏ ఆలోచన వస్తే అదే రూల్ అని సెటైర్ వేశారు. వివీఆర్వో, వీఆర్ఏలు చెప్పినట్టు- వినలేదని కేసీఆర్ అందరినీ తొలగించారు. భూభారతి చట్టంతో అధికారులు అహర్నిశలు కష్టపడ్డారు. కలెక్టర్ల దగ్గరున్న కొన్ని పవర్స్ ను కింది అధికారులకు ఇచ్చాం. పలు రాష్ట్రాల్లో ఉన్న భూచట్టాలను అధ్యయనం చేసి..చట్టాన్ని రూపొందించాం. 2020 చట్టం చేయకముందు రైతులు సంతోషంగా ఉన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న రైతుల కోసం కష్టపడ్డాం. నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేస్తున్నాం. ఏప్రిల్ 17 నుంచి రెవెన్యూ అధికారులే మీ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారు. మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా చేస్తాం. జూన్ 2 తర్వాత ప్రతి మండలానికి రెవెన్యూ అధికారులు మీ గ్రామాలకే వస్తారు. భూములున్న ఆసాములు,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ చట్టం రూపొందించే అవకాశం వచ్చినందుకు నా జన్మ ధన్యమైంది. అని పొంగులేటి అన్నారు. అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 తెలంగాణకు చారిత్రాత్మకమైన రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భూభారతి పోర్టల్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన భట్టి.. బాబా సాహెబ్ ఆలోచనలకు అనుగుణంగా భూభారతి తెచ్చామన్నారు. సామాన్య రైతులకు అర్తమయ్యేలా భూభారతి తీసుకొచ్చామన్నారు. గత బీఆర్‌ఎస్ సర్కార్ 24 లక్షల ఎకరాల హక్కులను కాలరాసిందని ఆరోపించారు భట్టి. ధరణి రైతుల పాలిటి శాపంగా మారింది. రైతుల ఆత్మగౌరవాన్ని ధరణితో తాకట్టు- పెట్టారు. ధరణి సమస్యలను ప్రస్తావించినా గత ప్రభుత్వం పట్టించుకోలె. ధరణితో ఎంతో మంది రైతులు కన్నీళ్లు పెట్టారుధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఆనాడే చెప్పినం. భూమి అంటే నమ్మకం, ఆత్మ గౌరవం. ప్రజలకు పనికొచ్చే చట్టం తెస్తామన్నాం..చెప్పినట్టు- చేశాం. హక్కులు కోల్పోయిన రైతులకు హక్కులు కల్పించేందుకు భూ భారతి తెచ్చాం. భూ భారతిని ప్రజలకు అంకితం చేస్తున్నం. పదేళ్లలో అసైన్ మెంట్ కమిటీలు లేవు. అసైన్ మెంట్ కమిటీ-ని పునురుద్ధరిస్తాం. ఏళ్లుగా సాగు చేసుకుంటు-న్న వారికి పట్టాలిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అని ప్రజలు నమ్ముతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం చట్టాలు తెస్తుంది కానీ పాలకుల కోసం కాదు. గత సర్కార్ హయాంలో తహసీల్దార్ పై పెట్రోల్ పోసి రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. భూమికి, రైతులకు విడదీయలేని బంధం ఉంది ఆ బంధం అలాగే ఉంచాలి.మొదటి సారి రైతులకు పట్టాలిచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని భట్టి అన్నారు.



## గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్‌కు రక్షణ

మొదటిపేజీ తరువాయి..

రూపొందించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్‌వర్కర్ల చట్టంలో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. కంపెనీలు, అగ్రిగేటర్లను సమన్వయం చేసేలా కొత్త చట్టం ఉండాలని చెప్పారు.
ఈ నెల 25 నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలన్నారు. మే డే రోజున చట్టం అమల్లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మిక శాఖ ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. ప్రజావాణి పై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించామని అధికారులు తెలిపారు. ప్రజావాణిలో 54,619 అర్జీలు ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4శాతం (37384) అర్జీలు పరిష్కారమయ్యాయి. ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు మరింత పారదర్శకమైన విధానాలు అమలు చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్ ను తనకు అందించాలని సీఎం కోరారు. లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు-చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీల వివరాలతో పాటు-.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల సమాచారాన్ని ఆన్ లైన్ లో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి..

కార్యాలయాల్లో సిట్ బృందం సోదాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఇప్పటివరకు మూడుసార్లు నోటీ-సులు ఇచ్చినా ఆయన బేఖాతరు చేశారు. విచారణకు రాకుండా పరారయ్యారు. మద్యం కేసులో విచారణకు హాజరుకావాలంటూ మార్చి 28, 29వ తేదీల్లో వరుసగా రెండుసార్లు సిట్ నోటీ-సులిచ్చినా ఆయన పట్టించుకోలేదు. ఈ కేసులో తనకు ఏ ప్రాతిపదికన నోటీ-సులిచ్చారో చెప్పాలంటూ .. సిట్ నోటీసుల్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వాటిలో తాము జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ కసిరెడ్డికి తగినంత సమయమిస్తూ ఏప్రిల్ 9న విచారణకు రావాలంటూ ఏప్రిల్ 5న సిట్ అధికారులు మూడోసారి నోటీ-సులిచ్చారు. ఈసారి కూడా ఆయన విచారణకు రాలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసేసి పరారైపోయారు.

## కంచ గచ్చిబౌలి భూముల వివాదం

మొదటిపేజీ తరువాయి..

తాజాగా విమర్శలుచేశారు.ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ-, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు- మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్‌ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులతో పాటు- ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు- నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది. 2003లో ఈ భూములను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం ఐఏంజీ సంస్థకు విక్రయించిందని తెలిపింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసిందని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఈ భూములు ప్రభుత్వానికి కేటాయించడంతో.. అందుకు ప్రతిగా ప్రభుత్వం మరో చోట వందలాది ఎకరాలను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిందని ఆ లేఖలో ప్రభుత్వం సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

## నేడు సీఎం రేవంత్ అధ్యక్షతన సీఎల్పీ భేటీ

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు కీలక ప్రజాహిత పథకాలపై సమీక్ష జరుగనుంది. ఈ సీఎల్పీ సమావేశంలో భూభారతి పథకం, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు పథకం, ఎస్సీ అండ్ ఎస్టీ వర్గీకరణ క్యాటగరైజేషన్ పై చర్చించనున్నారు. ఈ విషయాలే కాక , రాష్ట్రంలో నెలకొన్న ఇతర ప్రాధాన్యమైన అంశాలపై కూడా ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అభిప్రాయాలు పంచుకోనున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశర చేయనున్న ఈ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో విశేష ప్రాధాన్యం కలిగినదిగా భావిస్తున్నారు.



## మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లామరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించిన డాక్టర్ గుగులోత్ రవికుమార్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను,ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లాలని,వారు చేసిన త్యాగాలను భావితరాలకు




తెలియజేసే బాధ్యత అందరికి ఉందని,కులాంతరాలపై, దోపిడిపై, హక్కులపై, అస్పృశ్యతపై, స్త్రీల సమాన హక్కులపై,స్త్రీలకు ఓటు హక్కు కొరకై నిరంతరము పోరాటం చేసిన అంబేద్కర్ కి ఈ సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు."ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది" అన్నారు భారతరత్న డా॥ భీంరావు రాంజీ అంబేద్కర్. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దాం. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం.హాభారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవనుహాస్మరించుకుందాం..ఈ కార్యక్రమం లో నర్సింగ్ సూపరింటెండెంట్ విజయ లక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్స్ చైతన్య పావని, మమత, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, హెల్త్ సూపెర్వైసోర్ నాయిని శ్రీనివాస్, గంధసిరి కృష్ణ, 108 ,102 సిబ్బంది వెంకట రమణ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అంబేద్కర్ జయంతి

సాక్ష్యం (పాపన్నపేట,ఏప్రిల్ 14)
కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్



అన్నారు.పాపన్నపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు.రాజ్యాంగ నిర్మాత చిత్ర పటానికి పుష్పాంజలి సమర్పించారు.ఇందులో భాగంగా బీజేపీ మండల అధ్యక్షుడు బికొండ రాములు,గ్రామ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్,మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమ్మరి విట్టల్,భారాస నాయకులు గడీల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నిటలాక్షప్ప,నరేందర్ గౌడ్,ఖలీమ్,ప్రవీణ్ గౌడ్,లక్ష్మణ్,యువజన సంఘం సభ్యులు నాని,సామెల్,రాజు,దనుబాబుహరీష్,ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభ

### సూర్యాపేట సన్నాహక సభలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

సూర్యాపేట,ఏప్రిల్14(సాక్ష్యం): చరిత్రలో నిలిచిపోయేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. రజతోత్సవ సన్నాహక సభను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు జగదీశ్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న సభకు తరలివెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నాయని అన్నారు. కేసీఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వైఫల్యం చెందిందని జగదీశ్ రెడ్డి అన్నారు. నెరవేర్చలేని హామీలతో కాంగ్రెస్ అభాసుపాలైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీపై అన్ని రంగాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదు.. రైతు బీమా లేదు.. రుణమాఫీ పూర్తి కాలేదని.. ఆసరా ఫించన్లు పెంచలేదని.. ఉన్న పింఛన్లు సమయానికి ఇస్తలేరని విమర్శించారు. ఎన్నికల ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేసే దుస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు మోసపోయి ప్రజలు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల ప్రజల నోట నేడు కేసీఆర్ మాటలే వినిపిస్తున్నాయని జగదీశ్ రెడ్డి తెలిపారు. నీళు లేక ఎండిన పంటలు.. చేతికొచ్చిన ఎంతో కొంత పంటకు మద్దతు ధర లేక అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, రైతాంగం ఇలా అన్ని రంగాలలో ఎవరి నోట విన్న నేడు కేసీఆర్ మాటే వినిపిస్తుందని అన్నారు. గత పదేండ్లు బీఆర్ఎస్ హయాంలో.. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రశాంత వాతావరణాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటు-న్నారని తెలిపారు. ఉద్యమ సమయంలోనే అందరి కష్టాలు తెలుసుకొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ధితో మన రాష్ట్రాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు. అటు-వంటి గొప్ప నాయకత్వాన్ని కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి దూరం చేసుకున్నామని అన్ని రంగాల ప్రజలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో ఇంకా మూడున్నర ఏండ్లు ఎలా బతకాలో అని అన్ని రంగాల ప్రజలు ప్రశ్నార్థకంగా ఉన్నారని జగదీశ్ రెడ్డి అన్నారు. ఎప్పటి-కై-నా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అంతా నమ్ముతున్నారని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాటల కోసం ప్రజలంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

మొదటిపేజీ తరువాయి..

జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం





చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు.

కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

మొదటిపేజీ తరువాయి..

మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా



విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్-ఎ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్-బి లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్-సిలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన మంత్రివర్గం.. తొలికాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తొలి నుంచి ప్రయత్నం వేగవంతం చేశామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. ఇవాల్టి నుంచి భారీ స్థాయిలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. వర్గీకరణ గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేద.. తమ ప్రభుత్వం వచ్చాకే వర్గీకరణ పూర్తైందని అన్నారు. సోషల్ జస్టిస్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదనే దానికి నిదర్శనం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో కేబినెట్ కమిటీ-వేసి ముందుకు వెళ్లినట్లు మంత్రి దామోదర తెలిపారు. ఏకసభ్య కమిషన్ నియమించి నిష్పాక్షింగా రిపోర్టు ఇచ్చినట్లు చెప్పారు. 90 రోజుల్లో షమీమ్ అక్తర్ కమిటీ-రిపోర్టు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణ అంశంలో కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి దామోదర తెలిపారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.

## సన్నబియ్యంతో ఊరంతా పండగ

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రతీ రేషన్‌కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున్న సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల భద్రాచలంలో సిఎం ఒ పేద ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం రుచి చూశారు. తాజాగా సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా తన చుట్టుపక్కల వారికి బంతిభోజనం పెట్టింది. సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళకు రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చింది. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. అంతటితో ఆగకుండా తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టింది. దీంతో ఆ ఊరి ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కడుపారా తిన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో లక్ష్మిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ తెలియజేశారు. 'సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన కూతురి లక్ష్మికి నా ప్రత్యేక అభినందనలు. తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఆమె ఊరందరికి సహపంక్తి భోజనం పెట్టి, ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందాన్ని నింపిందో చెప్పే ప్రయత్నం చేసింది. సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా లక్ష్మి చేసిన పనికి నెటిజన్లు కూడా ఆమెను అభినందిస్తున్నారు.

## పటిష్ట రాజ్యాంగానికి పునాదివేసిన అంబేద్కర్

మొదటిపేజీ తరువాయి..

12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చారన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం÷-ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు.అంబేద్కర్ నమ్మిన సిద్దాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ- పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు- వస్తయా, ఇయ్యకపోతే సీట్లు- వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబందు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి.

## యునైటెడ్ యూత్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

కోదాడ ఏప్రిల్ 14 (సాక్ష్యం)

యునైటెడ్ యూత్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కోదాడ మండల



పరిధిలోని తోగర్రాయి గ్రామ కేంద్రంలో హరిజన వాడ లో ఈరోజు ప్రపంచ మేధావి భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకల్లో పాల్గొన్న కోదాడ మండల పార్టీ నాయకుడు దేవాలయ కమిటీ చైర్మన్ అమరనాయుని వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ స్టేట్ సెక్రటరీ కొండపల్లి ఆంజనేయులు, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి సులోచన రావు తదితరులు పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలు మరువలేని అని అన్నారు మన ముందు తరాలకు మరియు పిల్లలకు కూడా అంబేద్కర్ గొప్పతనం రాజ్యాంగం గురించి గొప్పతనం గురించి చాటి చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ సర్పంచ్ లు,మాజీ వార్డు నంబరులు , దళిత నాయకులు మరియు ,యువజన సంఘం సభ్యులు వీర బాబు, నరేందర్, కిరణ్, అరుణ్,విజయ్, నరేష్, కార్తీక్, సాయి, నాగరాజు, కొండలు, ప్రవీణ్ , అఖిల్, రాంబాబు, యశ్వంత్ సభ్యులు మహిళలు ,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతి వేడుకలు

కోదాడ ఏప్రిల్ 13 (సాక్ష్యం)

అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా గుడిబండ గ్రామ పెద్దలు మరియు కాలనీవాసులు, అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గుడిబండ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి గారు, మరియు పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి గారు, తుమాటి నాగిరెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు



మహమ్మద్ రఫీ గారు మరియు ఇతరులు కార్యక్రమానికి హాజరై అంబేద్కర్ గారి గురించి, ఆయన చేసిన సేవలను గురించి వివరించడం జరిగింది. ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే అందరూ ప్రతిఫలాలు పొందుకుంటున్నారని ఆయన వేడుకలు నిర్వహించుకోవడం గర్వకారణమని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో %వీ౹ూా% గుడిబండ అధ్యక్షులు సోమపంగు ప్రసాద్ మరియు ఆడ్హాక్ కమిటీ వారు, టీచర్ బుల్లెయ్య గారు, రమేష్, పులి తిరుపతి బాబు,ప్రవీణ్ గ్రామ పెద్దలు గామయ్య, బిక్షం, పాల్గొన్నారు.

## గణపవరంలో అంబేద్కర్ జయంతి

కోదాడ ఏప్రిల్ 14 (సాక్ష్యం)

గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక భాషా నిలయం గ్రంథాలయంలో గ్రంథాలయ కార్యదర్శి వట్టికూటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, బిఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, జాబి శెట్టి చంద్రమౌళి,పొట్టా కిరణ్



కుమార్, సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి,పాపిశెట్టి సత్యం,ఇర్ల నారపరెడ్డి, సోమిరెడ్డి జీవిత గ్రామ పంచాయతీ సెక్రెటరీ, కుంటి గొర్ల నాగభూషణం, కాసాని సత్యం, జాబిశెట్టి నాగ ప్రసాద్,బండి చిన్న కోటయ్య, అంచూరి చిన్న వెంకటరెడ్డి, ఓరుగంటి సత్యనారాయణ, అంచూరి చెన్నారెడ్డి, పాల్గొన్నారు.

## సీఎం జూమ్ మీటింగ్ కు హాజరైన నాయకులు

కోదాడ ఏప్రిల్ 14 (సాక్ష్యం)

కాపుగల్లు రైతు వేదిక నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం భూభారతి పోర్టల్ ప్రారంభం ముఖ్యమంత్రి చేతులపై జరుగుతున్న జూమ్ మీటింగ్ కు పలువురు నాయకులు హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు కోదాడ పీ ఎస్ చైర్మన్ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు కోదాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఏర్ల సీతారామరెడ్డి కోదాడ మండల వ్యవసాయ అధికారి రజనీ, ఝాన్సి, మహేష్, సల్మా, కోదాడ సొసైటీ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి ,కాపుగల్లూ చైర్మన్ నంబూరి సూర్యం పాల్గొన్నారు



# డ్రగ్స్‌ని తరిమికొడదాం

### యువతని కాపాడుకుందాం.. మత్తుతో చేసుకోకండి మీ జీవితం చిత్తు

### ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్

ఏటూరు నాగారం ఏప్రిల్ 14 (సాక్ష్యం న్యూస్) :

డ్రగ్స్ ని తరిమికొడదాం యువతని కాపాడుకుందాం. మత్తుతో చేసుకోకండి మీ జీవితం చిత్తు అంటూ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉ పాధ్యాయ ఐపీఎస్ అన్నారు. ఏటూరు నాగారం మండలంలోనీ రామన్న గూడెం గ్రామంలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో డ్రగ్స్. ఫోక్సో పై అవగాహన సదస్సు నిర్వహించారు. శిక్షణ పొందిన నార్కోటిక్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందాలు గ్రామంలో తనిఖీ నిర్వహించారూ సందర్భంగా ఏ ఎస్పీ




శివ%శీ% ఉపాధ్యాయ మాట్లాడుతూ యువత డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి మత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దునీ అన్నారు. డ్రగ్స్. పోక్స్ చట్టం.సైబర్ క్రైమ్. పై అవగాహన సదస్సు గ్రామాలలో యువతను విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రామన్న గూడెం లో డ్రగ్స్ పై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుంది అన్నారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు అన్నారు. ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు. డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ అంబేద్కర్. స్వామి వివేకనంద లాంటి మహాత్ములను. ఆదర్శనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలు అవరోధించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీ మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉ దాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు.డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుంది డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది. డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం.ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు. డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్ఐ తాజుద్దీన్. పోలీస్ సిబ్బంది విద్యార్థులు. యువత తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎండి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 14, (సాక్ష్యం న్యూస్)

సమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ కి ఇచ్చే నిజమైన నివాళి అని సింగరేణి సంస్థ చైర్మన్ సి అండ్ ఎండి ఎన్ బలరాం అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదరాబాదులోని సింగరేణి భవన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుభాని అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు .అనంతరం మాట్లాడుతూ భారత జాతిని ఏకతాటిపై నిలిపేందుకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శమని, ఆయన స్వప్నించిన సమ సమాజ నిర్మాణం కోసం అందరం కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య భారతదేశ ప్రగతికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిశా నిర్దేశం చేసిందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల వల్లే ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛా, సమానత్వం, సమాన అవకాశాలు లభించాయన్నారు. కార్మికులకు, మహిళలకు హక్కులను కల్పించిన ఆయన అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచంలోనే ప్రభావశీల వ్యక్తుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడు అని





కొనియాడారు. అంబేద్కర్ చెప్పినట్లుగానే విద్య ద్వారానే అవకాశాలను దక్కించుకోగలుగుతామని, ప్రతీ ఒక్కరు చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ ప్రతినిధి బోడ భద్రు, సింగరేణి భవన్ అధికారులు, ఉ ద్యోగులు, అధిక సంఖ్యలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు , తదితరులు,పాల్గొన్నారు.

# కమలాపూర్ బిల్ట్ ఫ్యాక్టరీ పునర్ధరించాలి

### మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు బాదవత్ రాజు

ఏటూరు నాగారం ఏప్రిల్ 14(సాక్ష్యం న్యూస్)

కమలాపూర్ బిల్ట్ ఫ్యాక్టరీ పునర్ధరించాలనీ మానవ హక్కుల వేదిక వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బాదవత్ రాజు అన్నారు. సోమవారం ఎటు నాగారం మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయం నుండి కమలాపూర్ బిల్ట్ ఫ్యాక్టరీ వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని కార్మిక కర్షక వర్గాల శ్రేయస్సు కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకులు పలు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం: వెంకటేశ్వర రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెంప్రతినిధి , ఏప్రిల్ 14 (సాక్ష్యం న్యూస్):

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని తెలంగాణ జన సమితి పార్టీ పినపాక మండల అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నతమైన అతిపెద్ద లిఖితరాజ్యాంగాన్ని మన దేశానికి సంపాదించిన నాయకుడు



భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. నేటి యువతరం ఆయన అడుగుజాడలలో పయనించి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ,అప్పుడే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని స్వేచ్ఛగా ఆత్మగౌరవంతో బతకడం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు, మంచి నడవడిక విద్య ఆర్థిక సౌలంబన ఆత్మ గౌరవానికి పునాదులు అనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బోడ లక్ష్మణ్ రావు, స్థానిక యువకులు కొప్పుల సాగర్, సాంబశివరావు, పంతం నాగరాజు, కాళ్ల నరసింహా, హనుమంతుల సాంబశివరావు పలువురు యువకులు, అధిక సంఖ్యలో స్థానికులు ,తదితరులు, పాల్గొన్నారు.

## మావోలకు వ్యతిరేకంగా వెలిసిన వాల్ పోస్టర్లు!



ఏటూరు నాగారం ఏప్రిల్ 14 (సాక్ష్యం న్యూస్)

ఏటూరునాగారం మండలంలోని పలు ప్రాంతాల్లో సోమవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు కలకలం సృష్టిస్తున్నాయి. ఆదివాసీ యువజన సంఘం పేరుతో ప్రధాన కూడళ్లు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో పోస్టర్లు వెలిశాయి. ఆదివాసీలను అడవుల్లోకి వెళ్లకుండా బాంబులు పెట్టి అడ్డుకుంటున్నారని, ఆదివాసీల మీద 'మావోల అప్రకటిత యుద్ధం ఏంటని ప్రశ్నించారు. ఆదివాసీలను చంపటం మీ సిద్ధంతమా? ఇందుకోసమేనా మీ పోరాటం? అని కర్రీ గుట్టపైకి ఆదివాసీలు రావద్దు. వస్తే బాంబులు పేల్చి చంపేస్తాం. మావోయిస్టుల హెచ్చరిక ఇదేనా మీ సిద్ధాంతం? ఇందుకోసమేనా మీ పోరాటం? ఆదివాసీల మీద మావోయిస్టుల అప్రకటిత యుద్ధం? కర్రిగుట్టలో మందు పాత్రలు మావోయిస్టులారా తీరవా మీ రక్త దాహాలు. అంటూ వాల్ పోస్టర్లో పేర్కొన్నారు. పరిసర ప్రాంతాలలో వాల్ పోస్టర్లు వెలిశాయి. వాల్ పోస్టర్లు కలకలం రేపుతున్నాయి.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 14 ,(సాక్ష్యం న్యూస్)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు జి .మణి మృదుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆయన జయంతి సందర్భంగా



ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థికవేత్త ,రాజకీయ నేత, సంఘసంస్కర్త ,అధ్యాపకుడు, డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ అని అన్నారు. అనంతరం భారత రాజ్యాంగ రక్షణ వేదిక నాయకులు మల్లెల రామనాథం అంబేద్కర్ గారి జీవితం విశేషాలు గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో కురుమెల్ల శంకర్, కొప్పుల రమేష్, నల్లపు అఖిల్ నాగదుర్గ, విద్యార్థిని విద్యార్థులు పాఠకులు, పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన పాండురాజు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , ఏప్రిల్ 14 ,(సాక్ష్యం న్యూస్):

ఖమ్మం జిల్లా ఓపెన్ బెంచ్ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలకు మణుగురు తరుపున స్కై జిమ్ ట్రైనర్ నాగరాజు ఆధ్వర్యంలోపర్నిక పాండురాజు



పోటీలో పాల్గొని ఓపెన్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ లో 53 కేటగిరిలో 90 కిలోల లిఫ్ట్ చేసి గోల్డ్ మెడల్ సాధించాడన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగిన పోటీల్లో ఈ యువకుడు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు .గతములో కూడా మణుగూరు తరుపున రాష్ట్ర స్థాయి బెంచ్ప్రెస్ ఛాంపియన్షిప్ లో పాల్గొని రెండు గోల్డ్ మెడల్స్ తీసుకువచ్చాడు అన్నారు.స్కై జిమ్ ట్రైనర్ నాగరాజు , తన శిష్యుడు పాండురాజు మణుగూరు ను పవర్లిఫ్టింగ్లో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడనికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కీలకపాత్ర

**ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేయడం హర్షనీయం**

**ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నది కాంగ్రెస్ పార్టీ..**

**కాంగ్రెస్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ..**



కోదాడ ఏప్రిల్ 14 (సాక్ష్యం)
ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ప్రభుత్వం సోమవారం జీవోను విడుదల చేసింది. ఈ పరిణామంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఉప కులాలకు (%ాజ ాబఎ-ఝుర్వ%) 15 శాతం రిజర్వేషన్లు అధికారికంగా అమల్లోకి రానున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ మలి దశ ఉద్యమకారులు రాయపూడి వెంకట నారాయణ అన్నారు. కోదాడ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ....ఎస్సీ ఉపకులాల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో అధికారులు గెజిట్ కూడా విడుదల చేశారు. ఎస్సీల్లో ఉన్న మొత్తం 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి కేటాయింపులు చేశారు. సామాజికంగా, విద్యా పరంగా, ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిన వారిలో 15 ఉప కులాలు ఉన్నాయని గుర్తించి గ్రూప్-ఏ కింద ఉన్న వారికి ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించారు. అదేవిధంగా మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 ఉప కులాలకు గ్రూప్-బీ కింద ఉన్న వారికి 9 శాతం, గణనీయంగా లబ్ధిపొందిన 26 ఉప కులాలను గ్రూప్-సీ కింద ఉన్న వారికి 5 శాతం రిజర్వేషన్లు వర్తించనున్నాయి అన్నారు. ఎస్సీ వర్గీకరణ తో కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. వర్గీకరణలో పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి, సబ్ కమిటీ చైర్మన్ ఉత్తంకుమార్ రెడ్డి పాత్ర కీలకమని అన్నారు.

## మాజీ వార్డ్ మెంబర్ గణేష్ కి పితృ యోగం

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 14 (సాక్ష్యం న్యూస్)
నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని బాధలపురం గ్రామంలో మాజి వార్డ్ మెంబర్ అవి రెండ్ల గణేష్ తండ్రి లక్ష్మయ్య సన్నాఫ్ గామయ్య ఈరోజు సోమవారం నాడు వృద్ధాప్యములో




అకాల మృతి %శ్రీ% చెందాడు.. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అతని భౌతిక కయానికి నివాళులర్పించి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు గ్రామస్తులు అవి రెండ్ల లక్ష్మయ్య గ్రామములో ఒకప్పుడు ఏ చిన్నపిల్లలకైనా సందులు వస్తే సందు ఆకు కట్టి అంతరం కట్టి నయం చేసే విషయంలో దిట్టా అటువంటి వ్యక్తి ఈరోజు అకాల మృతి చెందడం పై గ్రామం మొత్తం విషాదంలో ఉన్నది. ఈ విషయమై గ్రామంలోని పెద్దలు ఆయన అభిమానులు చాలా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో రెడపంగా మల్లయ్య అభిరేండ్ల సైదులు జన్నయ్య రెడపంగ మధు కామాలా అశోక్ శివనేని వెంకన్న రాపోల్ మహేష్ పంతంగి నాగరాజు బంటు శ్రీనివాస్ బోయ సామెల్ ఆవుల రేణు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయాలు దేశానికే ఆదర్శం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 14 ,(సాక్ష్యం న్యూస్)
భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు దేశానికే





ఆదర్శం అని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా మణుగూరు మండలం అంబేద్కర్ సెంటర్లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రకారమే దేశంలో పాలన కొనసాగుతుందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికై పోరాడి ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ సొంతం అన్నారు. సామాజిక,ఆర్థిక,రాజకీయ సమానత్వం సాధించడం ఆయన కల అన్నారు. అంబేద్కర్ ఆయన జీవితమంతా పీడిత, బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసమే పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. దేశ చరిత్రలో తిరుగు లేని వ్యక్తి ఆయన అని, ప్రపంచమే మేధావి అని కీర్తించిన అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం ప్రకారమే ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి సురక్ష బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు.

# అతి పెద్ద లిఖిత భారత రాజ్యాంగ కర్త అంబేద్కర్

**అవమానాలని ఆయుధంగా మలుచుకున్న ఆశాజ్యోతి..**
**నేటి యువతరం భీం రావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి..**
**ఘనంగా 134వ జయంతి వేడుకలు..**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 14 ,(సాక్ష్యం న్యూస్),
ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత భారత




రాజ్యాంగ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, అవమానాలను ఆయుధంగా మలుచుకున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,నేటి యువతరం ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ,మాల మహానాడు సంఘం మండల అధ్యక్షుడు వేర్పుల నరేష్ తో కలిసి అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయోధ్య చారి మాట్లాడుతూ అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన , అవమానాలకు ఆయధంగా మలచుకుని , ప్రపంచ మేధావి అయ్యారని తెలిపారు.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందనీ పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని , సామాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అన్నారు. మహనీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మనందరి అరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని , మానవాళికి దిశానిర్ధేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. అనంతరం మాల మహానాడు సంఘం అధ్యక్షులు వేర్పుల నరేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని , బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని తెలిపారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారన్నారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని తెలిపారు. చదువు మనిషికి మూడో నేత్రమని అన్నారు. బిఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం ఎంతో గర్వ కారణమన్నారు. బిఆర్.అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఎనలేని సంపద రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామ న్నారు. అంబేడ్కర్ అందరివాడు అని, ప్రపంచంలో ఉన్న ప్రతీ వ్యక్తి అంబేద్కర్ సూచించిన సన్మార్గంలో నడవాలన్నారు. మణుగూరులో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అంబేద్కర్ కి సంబంధించిన కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలిపారు. మనందరి కోసం అంబేద్కర్ అనే గొప్ప వ్యక్తి తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసి ఈ సమాజంలో నేడు అందరం స్వేచ్ఛగా తిరిగే హక్కును ప్రసాదించిన మహా నాయకుడు అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి జయంతి వేడుక నిర్వహణలో తాము పాలుపంచుకోవడం అదృష్టం అన్నారు. నేడు అనుభవిస్తున్న ప్రతిఫలాలు ఆయన రాసిన రాజ్యాంగం నుండే వచ్చాయన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు . ఆయన జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయం అన్నారు . యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ తరాలకు పునాది వేసుకోవాలన్నారు. అనంతరం మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద మహిళ పిట్టల మనేమ్మ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు అంబేద్కర్ సెంటర్ నుండి సురక్ష బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కమిటీ ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, బాలరాజు, భిక్షపతి, చిర్రా సరస్వతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం శ్రీనివాస రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యప్రకాశ్, క్లబ్ సభ్యులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిండిగ వెంకట్ , ప్రెస్ క్లబ్ సభ్యులు, భరోసా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అమీనుద్దీన్, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు పప్పుల జాన్, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు పోలెబోయిన అనీల్ కుమార్, బీసీ సంఘం నాయకుడు రుద్ర నాగరాజు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ మరియు క్లబ్ సభ్యులు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వర రావు, యాదగిరి గౌడ్, కుంట లక్ష్మణ్, ఆవుల నర్సన్న ,నాయకులు, సీపీఐ మండల నాయకులు సుధాకర్, కుటుంబరావు, మున్నా లక్ష్మీ కుమారి, బీఎస్పీ మండల భాద్యుడు



వర్కింగ్ ప్రెసిడెంట్లు దాసరి వెంకట్, వేర్పుల సురేష్,గౌరవ అధ్యక్షుడు మద్దెల భద్రయ్య, సభ్యులు ఉల్లోజు బాబీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, అంబేద్కర్ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు వేర్పుల రవి కుమార్, గౌరవ సలహాదారుడు దామల్ల వెంకన్న, కో - ఆర్డినేటర్ బేతం కిరణ్, భద్రాచలం మాల మహానాడు నాయకుడు చెట్టి జశ్వంత్, ఎలక్ట్రికల్ ఏడీఈ ఉమారావు, బీజేపీ మండల నాయకులు పోడియం పాక వెంకటేశ్వర్లు మరియు నాయకులు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొమ్ము హుస్సేన్, బోయిళ్ళ వెంకటేశ్వర్లు, ఆదివాసీ సంఘాల నాయకులు అలెం కోటి, మున్నూరు కాపు సంఘం మండల నాయకుడు గాండ్ల సురేష్, పద్మశాలి సంఘం నాయకులు, ముస్లీం మైనారిటీ నాయకులు, వడ్డెర సంఘం నాయకులు, గౌడ సంఘం నాయకులు, లంబాడ సంఘం నాయకులు, అధిక సంఖ్యలో పట్టణ ప్రజలు, తదితరులు , పాల్గొన్నారు.

# అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శప్రాయం

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

### ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 14 ,(సాక్ష్యం న్యూస్ )
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నేటి యువతకు ఆదర్శప్రాయంగా నిలిచిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజపిఎస్ అన్నారు .సోమవారం ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు .
అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు,బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆద్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాల







సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు,కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు, లాల్ బాబు మరియు ఎస్సైలు నరేష్,రమణా రెడ్డి, ప్రవీణ్ ,తదితరులు, పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రపంచ మేధావి అంబేద్కర్..

### సింగరేణి అధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 14 ,(సాక్ష్యం న్యూస్)
బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు .సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పీవీ కాలనీ అంబేద్కర్ పార్క్ ప్రాంగణంలోఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయూస్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి



పాలాభిషేకం చేసి గజమాల వేశారన్నారు. అనంతరం ఎస్ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవేత్త, సంఘ సంస్కర్త, న్యాయవాది ,దళిత బహుజనుల, దేశ పౌరుల అభ్యున్నత అభ్యున్నతకి పాటు పడిన దార్శనికునిగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన మహా మేధావి, గొప్ప ఆర్థిక వేత్త, పరిపాలనా సంస్కర్త అయిన డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ జన్మదిన మహోత్సవాన్ని జరుపుకోవడం మనందరికీ ఎంతో సంతోషదాయకమే కాక దేశ పౌరులకు ఎంతో గర్వ కారణం అన్నారు .

# అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

### కలెక్టర్ జితేష్ వి.పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 14 ,(సాక్ష్యం న్యూస్ ),
భారత రాజ్యాంగ నిర్మాత బడుగు



బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు .సోమవారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఎస్సీ సంక్షేమ శాఖ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఆయన, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు .అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన , అవమానాలకు ఆయధంగా మలచుకుని , ప్రపంచ మేధావి అయ్యారని తెలిపారు.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందనీ పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని , సామాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అన్నారు. మహనీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మనందరి అరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ,మానవాళికి దిశానిర్ధేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని , బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని తెలిపారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారన్నారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని తెలిపారు. చదువు మనిషికి మూడో నేత్రమని అన్నారు. బిఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం ఎంతో గర్వ కారణమన్నారు. బిఆర్.అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఎనలేని



సంపద రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అనసూర్య, హనుమంతరావు సూపరింటెంట్ , ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్, ఉత్సవ కమిటీ సభ్యులు కమిటీ కన్వీనర్ మారపాక రమేష్, కో కన్వీనర్లు కొప్పరి నవతన్ కుమార్, వేమూరి లక్ష్మీ భాయ్, సంభారపు నాగేందర్, కనుకుంట్ల నిర్మల, మెదని లక్ష్మీ బాయి, ఎంట్రీ భార్గవి, కూరపాటి రవీందర్, కమిటీ మెంబర్లు బడిలక పుష్పలత, సిరిమల్లె కుమారస్వామి, కర్న రత్నకుమారి, రెంటపల్లి మాధవి, గంధం కల్పన, మద్దెల సాయి సుధీర్, కొచ్చర్ల కమలా రాణి, సొల్లు రవి కిరణ్, దాసరి శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్, బొంకూరి పరమేష్, మోదుగు జోగారావు, సిరిగిరి మురళి, కొప్పుల సంజయ్ మహారాజ్, పాలెపు దుర్గేష్, కుంపటి నాగరాజు, తదితరులు, పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

### పశువులకు సరైన దాణా పెట్టలేదు
### దాణా పేరుతో 78 లక్షలు నొక్కేశారు
### టిటిడి ఇవో శ్యామల రావు ఆరోపణ

తిరుపతి,ఏప్రిల్14(సాక్ష్యం): గత ప్రభుత్వ హయాంలో ... తిరుమల గోశాలలో గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారని టిటిడి ఈఓ శ్యామలారావు సంచలన ఆరోపణ చేశారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈఓ మాట్లాడుతూ ... గత ప్రభుత్వ హయాంలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. పురుగులు పట్టిన ఫీడ్ ను గోవులకు తాగించారనీ, కాలం చెల్లిన మందులను వినియోగించారనీ, వ్యాధి సోకిన గోవులను...మిగతా గోవులతో కలిపేశారనీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను గోశాల లోపలికి కూడా అనుమతించలేదు అని చెప్పారు. గతంలో ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి టిటిడి విజిలెన్స్ ను గోశాలలోకి రానివ్వలేదని అన్నారు. అక్రమ బాగోతం బయటపడుతుందని హరినాథరెడ్డి విజిలెన్స్ ను అడ్డుకున్నారని చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి ... గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారు అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండుసార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదని ఈవో శ్యామలరావు అన్నారు.నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు. పురుగులు పట్టేసి వినియోగించుకోలేని నీళ్లు పట్టిస్తారా విజిలెన్స్ వాళ్లు వెళ్లేందుకు కూడా గతంలో అనుమతించలేదు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా.. గోశాల ఆవరణలో చెల్లాచెదురుగా మెడిసిన్స్ పడేశారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారు. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు.గత ప్రభుత్వ హయాంలో తితిదే ఐటీ విభాగంలో ఉన్నతస్థాయి అధికారి నియామకంలో నిబంధనలు గాలికొదిలేశారు. జీఎం స్థాయి అధికారి నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డారు. ఐటీ విభాగం వైఫల్యంతో భారీగా అక్రమాలు జరిగాయి. ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు. ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నాయి. అన్న ప్రసాదంలో నాణ్యత లోపించింది. స్వామివారికి ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పలు అక్రమాలు చేశారు. రూ.3 కోట్ల విలువైన సరకులకు రూ.25 కోట్లు- చెల్లించారు. జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా. తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని ఆయన చెప్పారు. పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం. భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచామని ఈవో శ్యామలరావు తెలిపారు.

## అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలు

### మామడి,బొప్పాయి పంటలకు తీవ్రనష్టం

విజయవాడ,ఏప్రిల్14(సాక్ష్యం): అకాల వర్షాలు పంటలను దెబ్బతీసాయి. అన్నదాతలు కోరుకోలేకుండా చేశాయి. అన్నదాతలకు అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వర్షాలు, వడగండ్ల వానకు భారీగా పంట నష్టం వాటిల్లింది. ఈదురుగాలలతో కూడిన వర్షంతో పంటలు నేలరాలాయి. చేతికొచ్చిన పంట నేలకొరగడంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రధానంగా మామిడి, బొప్పాయి, మొక్కజొన్న పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరు నియోజకవర్గంలో భారీ ఈదురు గాలులతో ఆకాల వర్షం పడటంతో పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. పగలు ఎండ వేడి సాయంత్రం గాలి దుమ్ములతో ప్రజానీకం తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి. ఈదురు గాలులకు పలు చోట్ల భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. తిరువూరు పట్టణంలో గాలులకు హోర్డింగ్‌లు, కరెంటు-స్థంబాలు నేలకొరిగాయి. తిరువూరు పట్టణంలో రాత్రి నుంచి కరెంట్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి తిరువూరు మార్కెట్ యార్డ్‌లో 1000కి పైగా ధాన్యం బస్తాలు తడిసిముద్దయ్యాయి. ఆరుగాలం కష్టంచి పండిన ధాన్యం తడవటంతో తీవ్ర నష్టం వాటిల్లింది అని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. తిరువూరు నియోజకవర్గంలో ఈదురు గాలుల బీభత్సం సృష్టించాయి. మామిడి, బొబ్బాయి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన మొక్కజొన్న, బొబ్బాయి,మామిడికాయలు నెలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికే లక్షల రూపాయలు పెట్టు-బడి పెట్టామని వరి పంట చేతికొచ్చిన సమయంలో పంట నష్టం జరగడంతో తీవ్రంగా నష్టపోయామని రైతుల ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి తమకు నష్ట పరిహారం అందచేయాలని రైతులు కోరుతున్నారు. ఇటు- తెలంగాణలోనూ రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. అకాల వర్షాలతో రైతులు బెంబేలెత్తి పోతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. వరంగల్, జనగామ, సమీప గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఈ వర్షాని వడగళ్ల వాన ధాటికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రధానంగా మామిడి రైతులు అయితే తీవ్రంగా నష్టపోయారు.

### తరచూ అగ్నిప్రమాదాలు

అనకాపల్లి,ఏప్రిల్14(సాక్ష్యం):
అనకాపల్లి పరిసరాల్లో తరచూ అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. లోపభూయిష్టమైన పర్యవేక్షణతో అనకాపల్లి జిల్లాలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాల ఘటనలు మరవక ముందే అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఆదివారం బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించి ఎనిమిది మంది మృతి చెందడంతో ఒక్కసారిగా జిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు. 2015లో ఎస్.రాయవరం మండలం గోకులపాడులో ఏడుగురు, 2022లో సబ్బవరం మండలం చిన్నయాతపాలెంలో ముగ్గురు దుర్మరణం చెందారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో ప్రమాదాలు చోటు-చేసుకుంటున్నా ప్రమాద నివారణ చర్యలు, నియంత్రణ పద్ధతులు పాటించడం లేదు. బాణసంచా వ్యాపారం లాభసాటిగా ఉండడంతో కొంతమంది తయారీ కేంద్రాలకు అనుమతులు తీసుకుంటు-న్నారు. అయితే. అనుమతుల జారీకి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం కొట్టిచ్చినట్లు-కనబడుతోంది. రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ, విద్యుత్ భద్రత వంటి పలు అంశాలను తరచూ పర్యవేక్షించాల్సి ఉంది. తమకున్న పలుకుబడితో అనుమతులు ఇవ్వడమే తప్ప, దాని నిర్వహణపై అధికారులు కనీస పర్యవేక్షణ చేయడం లేదు. ఫలితంగా ప్రమాదాలు చోటు-చేసుకుంటు-న్నాయి. బాణసంచా తయారీలో పొటాషియం, నైట్రేట్, సల్ఫర్ వంటి పేలుడు లక్షణాలు ఉన్న రసాయనాలను వినియోగిస్తున్నప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వెంటిలేషన్ ఉండాలి. రసాయనాల మిశ్రమంలో సరైన శిక్షణ కార్మికులకు ఇవ్వకుండా పనిలో పెట్టు-కోవడం కూడా ప్రమాదాలకు దారి తీస్తోంది. అనకాపల్లి జిల్లాలోని కశింకోట, కొత్తకోట, రాంబిల్లి, యలమంచిలి, నర్సీపట్నం, ఎస్.రాయవరం, సబ్బవరం ప్రాంతాల్లో అనధికారికంగా బాణసంచా కేంద్రాలు నడుస్తున్నాయి. స్థానిక పోలీసు, రెవెన్యూ అధికారులతో ఉన్న సంబంధాలతో వాటి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఊరికి దూరంగా పొలాలు, కొబ్బరి తోటల్లో షెడ్లు ఏర్పాటు- చేసుకొని ఈ తరహా కేంద్రాలు నిర్వహిస్తున్నారు. పేలుడు పదార్థాల చట్టం 1884 ప్రకారం రూపొందించిన నియమాలను నిర్వాహకులు పాటించడం లేదు. తయారీ లైసెన్సు, నిల్వ లైసెన్సు, విక్రయం, రవాణా వంటి లైసెన్సులు తీసుకోవాల్సి ఉన్నా ఆ నిబంధనలు పాటించకుండానే బాణసంచా వ్యాపారం సాగిస్తున్నారు. ఫార్మా పరిశ్రమల్లో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ జరిగిన ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. అచ్యుతాపురం సెజ్‌లోని వివిధ కంపెనీల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు కార్మికులు, విష్ణు కెమికల్‌లో ఒకరు, పరవాడలోని విశాఖ ఫార్మా సిటీ-లో శాంపిల్స్ సేకరిస్తుండగా ల్యాబ్ -టె-క్నీషియన్ మరణించారు.

# అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

**ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలు**

**దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే**

**అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక**

**రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం**

**పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు**

గుంటూరు,ఏప్రిల్14(సాక్ష్యం): అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం,



నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేడ్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు.

సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది.. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేడ్కర్ రాజ్యాంగమే కారణం.. నేను మీకు ఆయుధాలు ఇవ్వలేదు... ఓటు హక్కు ఇచ్చాను అని అంబేడ్కర్ అన్నారు.. గత ఐదేళ్లలో ఆనందంగా ఉన్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ఇక, రాజధానిని స్మశానం అన్నారు.. ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుకుంటున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకూ భయంకరమైన వాతావరణం ఉంది.. నా జీవితంలో అలాంటిది ఎప్పుడూ చూడలేదు.. నేనుకూడా బయటకు రాలేని పరిస్థితి ఉండేదన్నారు.. హెలికాప్టర్ లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు.. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు-ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేడ్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేడ్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు-న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ-4 కార్యక్రమం అన్నారు. ఇక, ప్రతినెలా మీటింగులు పెట్టాం.. గ్రామంలో ఎక్కడా దళితులపై దాడులు జరగకూడదని ఆదేశించాను.. ఇప్పుడు ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు.. భవిష్యత్తులో ఎస్సీల పిల్లలందరూ చదువుకునేలా చూస్తాం.. రత్నలత తండ్రి ఎంత ఆనందంగా ఉన్నారో చూశాం.. కూతురు విదేశంలో ఉద్యోగం చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారని చంద్రబాబు తెలిపారు.

# గోసంరక్షణను పెద్ద బాధ్యతగా చేపట్టాం

**గతంలో గోవులకు కనీసం పరిశుభ్ర దాణా ఇవ్వలేదు**

**పాడైన మందులను ఇచ్చి గోవుల ఆరోగ్యం దెబ్బతీసారు**

**భూమనకరుణాకర్ ఆరోపణల్లో వాస్తవం లేదు**

**టిడిడి ఇవో శ్యామలరావు వివరణ**

తిరుపతి,ఏప్రిల్14(సాక్ష్యం): టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని టిటిడి ఈవో జె శ్యామల రావు తెలిపారు. గత పాలనలో జరిగిన అవకతవకలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిటిడిలో ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నామని సోమవారం టిటిడి పరిపాలనా భవనంలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్ లోను భారీగా అక్రమాలు, అవకతవకలు చోటు-చేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇపుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను అనుమతించలేదని, ఇపుడు ఎవరైనా గోశాలకు వెళ్లి చూడవచ్చని, చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామన్నారు. టిటిడి గోశాలలో పాల ఉత్పత్తిలో గతం కంటే అదనంగా గోవులు పాలు ఇస్తున్నాయన్నారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు టిటిడి గోశాలలో పలు అక్రమాలు, అవకతవకలు జరిగాయని అప్పటి విజిలెన్స్ నివేదికలలో తేటతెల్లమవుతోంద న్నారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, ఎక్కడ తయారు చేశారో లేబుల్ లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు తెలిపారు. , పురుగులు పడ్డ దాణా, పాచిపట్టిన నీరు అందించారని, చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని టిటిడి విజిలెన్స్ నివేదికలలో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని మాట్లాడారు. తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదన్నారు. టిటిడి గోశాలలో 100 ఆవులు అనుమానాస్పదంగా మరణించాయని, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ టిటిడి ట్రస్ట్ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చేసిన ఆరోపణలను నిరాధారమైనవని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఈఓ తోసిపుచ్చారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు ఎస్వీ గోశాలలో చాలా అవినీతి కార్యకలాపాలు జరిగాయని, అప్పట్లో ఎస్వీ డెయిరీ ఫామ్‌లో టిటిడి విజిలెన్స్ నివేదిక సమర్పించిన వీడియో క్లిప్పింగ్‌లు మరియు గణాంక ఆధారాలను, టిటిడి గోశాలలో జరిగిన దుర్వినియోగాన్ని మీడియా ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గోవులు ప్రతి నెల సగటు-న 15 ఆవులు వయోభారం, వ్యాధులతో చనిపోతాయని చెప్పారు. 2024 ఏడాది నాటికి 179 గోవులు దురదృష్టకరమన్నారు. శ్రీ బి. కరుణాకర్ రెడ్డికి నిజంగా గోవుల మీద ఆందోళన వుంటే వారి పాలనలో జరిగిన అక్రమాలపై ఎందుకు దర్యాప్తు చేయలేదన్నారు. టిటిడి గోశాలకు కొత్తగా డైరెక్టర్ వచ్చాక ఈ




మరణించగా, 2025 ఏడాదిలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో 43 గోవులు మృతి చెందాయన్నారు. చనిపోయిన గోవులు వయోభారం, వ్యాధుల కారణంగా సహజ మరణాలేనన్నారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 59 లేగ దూడలు జన్మించాయన్నారు. వాస్తవాలు ఇలా వుంటే టిటిడి బోర్డు మాజీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేశారని, గోవుల దాణాను విస్మరించినట్లు, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే మృతి చెందినట్లు- నిరాధారమైన ఆరోపణలు చేయడం అవకతవకలు, అక్రమాలు, నిర్లక్ష్యం తదితర అంశాలన్నీ వెలుగులోకి వస్తున్నాయన్నారు. గతంలో దళారులకు అడ్డాగా మారిన టిటిడిని , ఇపుడు దళారులపై పూర్తిగా కట్టడి చేసి చర్యలు చేపట్టామన్నారు.గత జూన్ నుండి టిటిడిలో అన్నప్రసాదం మరియు శ్రీవారి ప్రసాదాల రుచిని పెంచడం, లడ్డూ నాణ్యత, సేవలలో పారదర్శకత, దర్శన టిక్కెట్లు, వసతి, దళారులను కట్టడిచేయడం, టిటిడి ఐటీ- విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. టిటిడి ఐటీ- విభాగంలో అనర్హుని ఐటీ- జీఎంగా చీఫ్ ఇంజనీర్ ర్యాంక్ హోదాలో నిబంధనలకు విరుద్ధంగా నియమించారని, అక్రమ నియామకంపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత జూన్ నెలకు ముందు శ్రీవారి లడ్డు ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరాదారులపై చర్యలు చేపట్టి వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టామన్నారు. అదేవిధంగా శ్రీవారి అన్నప్రసాదాల తయారీకి సేంద్రీయ ఉత్పత్తులను విరాళంగా ఇచ్చే పేరుతో, దాతలు రూ.5 కోట్ల విలువైన కల్తీ సేంద్రీయ ఉత్పత్తులను సరఫరా చేసినందుకు, దాదాపు రూ.25 కోట్ల వరకు దాతలకు టిటిడిలో పలు ప్రివిలేజేస్ కల్పిస్తూ పాస్ పుస్తకాల ప్రయోజనాన్ని పొందేలా నిర్ణయాలు తీసుకున్నారని, నిబంధనల ప్రకారం ఇలాంటి విరాళాలకు ఎలాంటి ప్రత్యేక హక్కులు లేకున్నా ప్రివిలేజ్డ్ పాస్ పుస్తకాలు జారీ చేశారన్నారు. ఇలాంటి అక్రమాలను తాము రద్దు చేశామని ఈవో మీడియా ముందు చెప్పారు. ప్రస్తుతం భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాల రుచి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పంపిణీ చేస్తున్నామని, భక్తుల మనోభావాలు కాపాడటానికి కట్టు-బడి ఉన్నామని, ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని, ప్రస్తుతం అందుతున్న సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టిటిడి జేఈఓ వీరబ్రహ్మం, డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్ మరియు ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఎస్వీ గోశాల శ్రీనివాసులు, వీజీఓ విజిలెన్స్ రామ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

# కృష్ణానది లంకభూముల్లో స్పోర్ట్స్ సిటీ

విజయవాడ,ఏప్రిల్14(సాక్ష్యం): కృష్ణా నదీ తీరాన స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తోంది. ఇబ్రహీంపట్నంను ఆనుకుని ఉన్న కృష్ణా లంక భూములను మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, ఇతర అధికారులు పరిశీలించారు. కృష్ణా నదిలో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోనీ పెదలంక, చిన లంకలో ఉన్న లంకభూములు పరిశీలించారు. మూడు కిలోమీటర్లు లంక భూముల్లో కాలినడకన తిరిగారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయని.. ఇప్పటికే 3 వేల మంది కార్మికులు,500 మెషీన్లు పనులు చేస్తున్నాయన్నారు. ఈ నెలాఖరుకు సుమారు 15 వేల మంది కార్మికులు రోజువారీ పనుల్లో పాల్గొంటారని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు.

అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ- ఉండాలని సీఎం చంద్రబాబు చెప్పినట్లు వెల్లడించారు. దీని కోసం 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని.. కృష్ణా లంక భూముల్లో స్పోర్ట్స్



సిటీ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు- స్పష్టం చేశారు. జలవనరుల శాఖ అధికారులు, కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. నెలరోజుల్లోగా కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని.. కమిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలతోపాటు స్థానిక నేతలు కోరుతున్నారని అన్నారు.

అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని సీఎం చంద్రబాబు సైతం చెప్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అందుకోసం 2 వేల ఎకరాల భూమి అవసరమవుతోందని పేర్కొన్నారు. కృష్ణా లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై కమిటీ- ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందుకోసం.. జల వనరుల శాఖ అధికారులు, కలెక్టర్‌తోపాటు- ఇతర ఉన్నతాధికారులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కమిటీ- నెలరోజుల్లోగా నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ కమిటీ- ఇచ్చే నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. అయితే ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నదీ తీరాన స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు- చేయాలనీ ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. ఆ క్రమంలో ఇబ్రహీంపటణాన్ని ఆనుకుని ఉన్న కృష్ణా లంక భూములను పరిశీలించాలని మంత్రి నారాయణను ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా కోరారు. ఈ నేపథ్యంలో వారి కోరిక మేరకు కృష్ణా నదిలో ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల పరిధిలోనీ పెద లంక, చిన లంకలో ఉన్న లంక భూములను జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, ఇతర అధికారులతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. అయితే మూడు కిలోమీటర్లు లంక భూముల్లో కాలి నడకన మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, బోండా ఉమాతోపాటు ఉన్నతాధికారులు ఆ ప్రాంతంలో పర్యటించారు. అనంతరం మంత్రి నారాయణ విలేకర్లతో మాట్లాడారు.ఇకపోతే రాజధాని అమరావతి నిర్మాణపు పనులు ఊపందు కొంటున్నాయని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. అందుకోసం ఇప్పటికే 3 వేల మంది కార్మికులు, 500 మెషీన్లు పనులు చేస్తున్నాయని ఆయన వివరించారు. ఏప్రిల్ మాసాంతం నుంచి సుమార 15 వేల మంది రోజు వారీ పనుల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు.

# అన్నదానమే మానవ సేవ

## సమాజ సహాయక సేవలో షేక్ సత్తార్ సాహెబ్

సాక్ష్యం (హైదరాబాద్ (ప్రతినిదిఏప్రిల్ 14):
దూదేకుల సంగం జాతీయ అధ్యక్షులు షేక్ సత్తార్ సాబ్ గారి,మనవడు చిరంజీవి షేక్ రెహ్మాన్ పుట్టినరోజు సందర్భంగా మా సహాయ సేవా



కార్యక్రమాల్లో భాగంగా అల్లాహు తలా కల్పించిన అవకాశంతో విజయనగర్ కాలని ప్రభుత్వ హైస్కూల్ లోని సుమారు 65 - 70 నిరుపేద, అనాథ విద్యార్థులకు భోజనం, పండ్లు, కేక్ దానం చేయడం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమంలో నాటి బాటు అనాథ హాస్టల్ ఉద్యోగి, నరసింహ, షేక్ కాజావలి తదితరులు పాల్గొనడం జరిగినది.

# నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు..

**డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్**

- **అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకింతం చేశారు**
- **మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్**
- **మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు**
- **నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు**

సాక్ష్యం (మెదక్ ప్రతినిదిఏప్రిల్ 14)
రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళు



లర్పించారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకింతం చేశారని ఆయన కొనియాడారు. అనంతరం మెదక్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్ మాట్లాడుతూ రాజ్యాంగ పితామహుడు డా. భీంరావ్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం తరువాత దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్ళడంలో ఆయన పాత్ర మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, తాజా మాజీ కౌన్సిలర్ దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, హరిత, జ్యోతి క్రిష్ణ, దాయర రవి, రాగి అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, రమేశ్ గౌడ్, మంగ మోహన్ గౌడ్, గూడూరి అరవింద్, గాడి రమేశ్, ఉమర్, నాగరాజు, యండి సూఫి, గూడూరి క్రిష్ణ, లల్లూ, ముజాంబిల్, సలీం లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.

నారాయణఖేడ్ నియోజకవర్గంబిఏప్రిల్ 14( సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ర్యకల్ రోడ్డు లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఈరోజు ప్రపంచం మేధావి భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి వారిని స్మరించుకొని నివాళులర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో మరియు సామాజిక సమానత్వం కోసం పోరాడడంలో ఆయన కీలకపాత్రను గౌరవిస్తూ దేశవ్యాప్తంగా ఈరోజు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆయన రచించిన రాజ్యాంగం పట్ల మరియు వారి పట్ల వ్యవహరిస్తున్న






తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై భీమ్ జై బాబు జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాజ్యాంగా రక్షణ కోసం అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని అది మన అందరి బాధ్యతని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు అనంతరం రాజ్యంగా పిటికను ప్రతిజ్ఞా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కౌన్సిలర్లు, మరియు గుండు లక్ష్మణ్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు,వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,విఠల్ రావు పాటిల్ మాజీ సర్పంచ్,డానియల్,అర్జున్ మాజీ ఎంపీటీసీ, సంజయ్, సామెల్,మున్సిపల్ పట్టణ ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# దళిత పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

**అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి**

**అంటరానితనాన్ని రూపుమాపిన గొప్ప వ్యక్తి అంబేద్కర్**

**గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్**

ములుగు ప్రతినిధి
ఏప్రిల్ 14(సాక్ష్యం న్యూస్):
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, వారు రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రవిచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత పక్షపాతిగా కొనసాగుతున్నారని, అంటరానితనాన్ని రూపుమాపిన మహావ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని రూపొందించి అన్ని వర్గాల వారికి సమానత్వం ఉండే విధంగా రాజ్యాంగంలో పొందుపరిచారని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. దళితుల కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేమని, దళితుల వెనుకబడుతనాన్ని రూపుమాపేందుకు





పట్టుబట్టిన విక్రమార్కుల కృషి చేశారని అన్నారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు (స్థానిక సంస్థల )కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ కార్యక్రమంలో కలెక్టర్ కచ్చితంగా పాల్గొంటారని అనుకున్నప్పటికీ నేడు హైదరాబాద్లో జరిగిన సమావేశానికి హాజరు కావలసి ఉండగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, దళిత సంఘాల నాయకులు చెప్పిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి త్యాగం ఎన్నటికీ మరువలేమని, నేటి విద్యార్థులు యువత ఆయన గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు. దేశంలో గొప్ప నాయకుల కృషిని వారి మరణ అనంతరమే విగ్రహాలు ఏర్పాటు చేస్తారని, అంబేద్కర్ బతికుండగానే ఆయన చేసిన సేవలను గుర్తించి 1950లోనే విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంబేద్కర్ ఏర్పాటు చేసుకున్న లైబ్రరీలో 50 వేల పుస్తకాలను పొందుపరచుకొని వాటిని పఠనం చేశారని, వీధిలైట్ల మధ్య విద్యాభ్యాసం చేసి గొప్ప వ్యక్తిగా ఎదిగారని కొనియాడారు. తక్కువ సమయంలోనే ఉన్నత చదువు చదివి లండన్ ఎకనామిక్ పట్టాను పొందారని, విద్య నేర్చుకోవడం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. చదువు నేర్చుకోవడంలో విద్యార్థులు నిర్లక్ష్యం వాయించవద్దని, విద్యతోనే తలరాతలు మారుతాయి అని అన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా గ్రంథాల చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా అదనపు ( స్థానిక సంస్థల ) కలెక్టర్ ఏం సంపత్ రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లక్ష్మణ్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, దళిత సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులతో కలిసి పూలమాల వేశారు. బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల వెల్ఫేర్ అధికారి ఎస్ లక్ష్మణ్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి , డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజ్ కుమార్ , జాతీయ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ.జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు మురుకుట్ల నరేందర్. ,అంబేద్కర్ వాదులు వివిధ తదితరులు పాల్గొన్నారు.
ఏటూరు నాగారం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో దళిత ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అటవి శాఖ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్. జాతీయ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ. ఎమ్మార్పీఎస్ నాయకులు వావిలాల స్వామి. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు. బిజెపి పార్టీ నాయకులు జాడి రామరాజు. ప్రజా సంఘాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు



అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని అన్నారు. విద్య నేర్చుకోవడం ద్వారా ఏదైనా సాధించవచ్చు అని ప్రతి ఒక్కరు అంబేద్కర్ స్ఫూర్తితో చదువుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 64 మాస్టర్ డిగ్రీ పట్టాలను పొందాలని . అంబేద్కర్ చదువుకోడానికి ఎన్నో కష్టాలు నష్టాలు అవమానాలు ఎదుర్కొని దేశం గర్వించదగా గొప్ప వ్యక్తి ఎదిగాడని ఆయన ఆశయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వరంగా మారనున్న భూభారతి చట్టం: పాయం

## బిఆర్ అంబేద్కర్కు ఘన నివాళి.. ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 14 ,(సాక్ష్యం న్యూస్),
భూమిని నమ్ముకొని ఎన్నో ఇబ్బందులు





పడుతున్నా రైతులకు భూభారతి చట్టం వరంగా మారనుందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మణుగూరు మండలం గుట్ట మల్లారం రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ఆయన పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి రోజున భూభారతి చట్టాన్ని ఆవిష్కరించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం వలన అనేక మంది రైతులు ఇబ్బంది పాలయ్యారని, రైతుల సమస్యలు పరిష్కరించుకోవడానికి భూభారతి చట్టాన్ని ఆవిష్కరించామని ,రైతులు వారి భూమిని నమ్ముకొని భూమి వల్ల ఇబ్బందులు పడుతున్న వాళ్ళకి ఈ భూభారతి చట్టం వరంలాగా మారుతుందని తెలిపారు. ఈ చట్టాన్ని ప్రజాప్రభుత్వం తీసుకొచ్చిందనీ, భూ సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ భూభారతి చట్టంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.
ఈ భూభారతి చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజు తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ చట్టం ద్వారా ప్రజలందరూ వారి భూమి సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ డి ఏ తాతారావు ,ఏవో రాహుల్ రెడ్డి, ఏఈఓ లు కొమరం లక్ష్మణరావు,హారిక, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య , మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 వ జయంతి ఘనంగా వేడుకలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా సదాశివపేట అంబేద్కర్ స్ఫూర్తితో సిపిఐ పోరాటాలు సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తాజుద్దీన్ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్ఫూర్తితోనే సిపిఐ పార్టీ పోరాటాలు చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదకార్యదర్శివర్గ సభ్యుడు తాజుద్దీన్ అన్నారు . సోమవారం సదాశివపేటలో సిపిఐ పార్టీ కార్యాలయం అంబేద్కర్





జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సిపిఐ నేతలతో కలిసి పూలమాలలు అర్పించారు సోమవారం సదాశివపేటలో సిపిఐ పార్టీ కార్యాలయం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తాజొద్దిన్ సిపిఐ నేతలతో కలిసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా తాజొద్దీన్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల కోసం అణగారిన వర్గాల వర్గాల అభివృద్ధి కోసం సిపిఐ పోరాటం చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షఫీ అహ్మద్, సాధిక్ అలీ, బుజ్జమ్మ, ప్రియాంక, ముస్తఫా, సత్యమ్మ,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్ర విజయవంతం

## ప్రతీ గ్రామంలో హనుమాన్ శోభాయాత్రలను నిర్వహించాలి - డా. మోహనకృష్ణ భార్గవ

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా కేంద్రంలోని సోమవారం రోజున శ్రీరామ్ నగర్ కాలనీలో సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ నగర కార్యకర్తలతో జిల్లా కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.
గత శనివారం పట్టణంలో వైభవోపేతంగా జరిగిన వీర హనుమాన్ విజయయాత్రని ఉద్దేశించి కార్య నిర్మాణం, కార్యాచరణ, జన సమీకరణ తదితర అంశాలపై పునః సమీక్షించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో వందాలాది హిందువులు కదలివచ్చి శోభాయాత్రను విజయవంతం చేసారని, నగర కూడల్లు అంతా కాషాయమయంగా మారాయని, జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ జయ నినాదాలతో మారుమ్రోగాయని అన్నారు. ఇదే విధమైన ఐఖ్యత, చైతన్యంతో మరెన్నో కార్యక్రమాలు చేపడుతూ హిందువుల శక్తిని, భక్తిని, యుక్తిని, చైతన్యాన్ని చాటిచెపుతూ జనగామ కేంద్రంలో ఆధ్యాత్మిక, ధార్మిక వాతావరణాన్ని నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ఈ శోభాయాత్ర విజయవంతం కావడానికి కృషిచేసిన కార్యకర్తలకు, వివిధ హిందూ సంస్థలకు, యాజమాన్యాలకు, పత్రిక విలేకరులకు, వ్యాపారవేత్తలకు, భజన



మండలీలు, దేవాలయాల నిర్వాహకులకు, నాయకులకు, యువకులకు ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి కార్యక్రమంలో ఎటువంటి సమస్యలు ఏర్పడకుండా కార్యక్రమం మొదటి నుండి చివరి వరకు పర్యవేక్షించిన పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా యావత్ జిల్లాలోని ప్రతీ గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ప్రతీ గ్రామంలో హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, ఉల్లెంగుల రాజు నగర ప్రముఖ్ అంబటి బాలరాజు, సభ్యులు కుందారపు భైరునాథ్, మాసరాజు, కుర్రెముల రాంప్రసాద్, ఉమాకర్ రెడ్డి, కందాడి యాదగిరి, తెల్కపల్లి సాయికుమార్, చంద్రగిరి దుర్గాప్రసాద్, అవదుర్తి శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా నిర్వహించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి

అల్వాల్, వెంకటాపురం ఏప్రిల్ 14 (సాక్ష్యం న్యూస్)
మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో వెంకటాపురం 135 డివిజన్లోని సుభాష్ నగర్ వార్డ్ ఆఫీస్ దగ్గర డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడి నుండి జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ అశోక్ నగర్ బస్తీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి తోట లక్ష్మీకాంత్ రెడ్డి, 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీ కృష్ణ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ భాస్కర్, కేబుల్ శేఖర్, నరేష్, రఘునాథ్ శివశంకర్, సదానందం అశోక్ నగర్ బస్తీ పెద్దలు సురేందర్, ప్రభాకర్, దుర్వాస్, జగదీశ్వర్, భగవాన్ మధుసూదన్ గౌడ్, ఆషారాణి పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం అందించాలి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యంన్యూస్:
వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోని,పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేలు ఆర్థిక సహాయం అందించాలని జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సోమవారం జనగామ మండలంలోని సిద్దెంకి,ఎల్లంల,పెంబర్తి గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన ఆకాల వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను



వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.స్థానిక జిల్లా కలెక్టర్,వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.పల్లా మాట్లాడుతూ వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ఆదుకోని,ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం అందించాలన్నారు.వానల వల్ల దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేయాలన్నారు.మామిడి,బత్తాయి, సపోటా తదితర పంటలు గాలి దుమారానికి పూర్తిగా ధ్వంసమయ్యాయ్యాయని,వెంటనే వీటిని కూడా సర్వే జరిపి నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కలెక్టర్ రాహుల్ రాజ్

సాక్ష్యం (మెదక్ ప్రతినిది, ఏప్రిల్ 14)
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో రాందాస్ చౌరస్తా, పోస్ట్ ఆఫీస్



సర్కిల్ వద్ద డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్హౌ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాహౌక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, వివిధ కుల సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు.హౌఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు అంబేద్కర్ గారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సామాజిక ఉద్యమ కెరటం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ఎస్ సీ , ఎస్ టీ , బీసీ మైనార్టీల సామాజిక ఉద్యమ కెరటం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని దేశాన్ని కాపాడుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వరంగల్ లోని ఓంకార్




భవన్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశాన్ని మతం భాషా ప్రాంతం పేరుతో విచ్ఛిన్నం చేసి అధికారాన్ని కాపాడుకునేందుకు దోపిడి పాలకులు నిరంతరం ప్రయత్నిస్తున్నారని ఈ క్రమంలో అన్ని వర్గాలకు సమన్యాయం కోసం ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగాన్ని సైతం మార్చేందుకు బిజెపి మతోన్మాద పాలకులు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో కలలుకని దేశాన్ని సామాజికంగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాజ్యాంగాన్ని రచిస్తే అందు విరుద్ధంగా పాలకులు వివరిస్తూ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. అలాంటి వారే మళ్లీ అంబేద్కర్ పేరు జపం చేయడం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్ ఆశయాలను భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి రాష్ట్ర నాయకులు మందరవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర జిల్లా నాయకులు సుంచు జగదీశ్వర్ చంద్రయ్య రాజిరెడ్డి కొమురయ్య సావిత్రి నాగేష్ ఉదయ రవి మల్లికార్జున్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సిపిఎం జనగామ పట్టణ కమిటీ

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ పట్టణ సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి134 జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అనంతరం సిపిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమం కి పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ గర్వించదగ్గ విజ్ఞాని మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అన్నారు దేశ స్వాతంత్రం అనంతరం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడని భారతావనికి రాజ్యాంగాన్ని అందించిన మార్గదర్శకుడు అని అన్నారు ప్రపంచానికే మార్గదర్శకంగా ఉన్న మన రాజ్యాంగాన్ని నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తోట్లు పొడుస్తుందని దాన్ని మార్చాలని చూస్తుందని అన్నారు దేశంలో సమానత్వం కొరవడిందన్నారు దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్తూ తన మూల సిద్ధాంతమైన మనుధర్మ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తుందని అన్నారు ఆర్ఎస్ఎస్ కనుసనల్లో ప్రభుత్వాన్ని నడిపిస్తూ దళిత మైనార్టీ బీసీ వర్గాలను ఐక్యం కాకుండా కులాల పేరుతో మతాల పేరుతో రాజకీయాలు చేస్తుందచేస్తుందని ఒకే దేశం ఒకే ఎన్నికతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఉందని హెచ్చరించారు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి అంటే నూటికి 90 శాతంగా ఉన్న అణగారిన వర్గాలు ఐక్యం కావాలని కోరారు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం




సామాజిక న్యాయం కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తుందని దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు చూపిన బాటలో నడుస్తుందని రాబోయే కాలంలో ప్రజలు మరింత చైతన్యవంతమై బిజెపిని తరిమికొట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం బూడిది ప్రశాంత్ పాము శ్రీకాంత్ బండ సౌందర్య కార్యదర్శులు భూనాద్రి వెంకటేష్ గంగరబోయిన మల్లేష్ రాజ్ కొండ వరలక్ష్మి సిద్ధిరాల ఉపేందర్ మాదాసి సుధాకర్ మతం సాయి ప్రసాద్ కోయల్ కార్ సాయి ప్రకాష్ గట్టయ్య నాగరాజు గుంటుపల్లి సబిత తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ టైగర్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు జయప్రదం చేయండి

### యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అసెంబ్లీ టైగర్ , యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు జయప్రదం చేయాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. వరంగల్ లోని ఓంకార్ భవన్ లో సోమవారం మీడియా సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు , అసెంబ్లీ టైగర్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ప్రారంభ సభ మే 12 వ తేదీన మచ్చాపూర్ స్తూపం వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ చేశారు. కామ్రేడ్ ఓంకార్ త్యాగాలకు నిలువెత్తు ఆదర్శం అని రాజకీయాలకు వన్నె తెచ్చిన త్యాగధనులు అని చట్టసభల్లో ప్రజా ప్రతినిధులు ఎలా వ్యవహరించాలో వాటికి వన్నె తెచ్చిన మహోన్నత నేత అని అన్నారు. ఓంకార్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరమణ తరువాత నర్సంపేట కేంద్రంగా మలి దశ భూ పోరాటం ప్రారంభమైందన్నారు. అది ఉ మ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విస్తరించి




లక్షలాది ఎకరాల భూ పంపిణీ జరిగింది అని ఇది సహించని భూస్వాములు నరహంతక ముఠాలు కలిసి సాగించిన నిర్బంధం లో వందలాది మంది కార్యకర్తలు అమరత్వం పొందినారు అని ఈ క్రమంలో నిర్బంధం పేరుతో నాటి సిపిఎం ఓంకార్ ని పార్టీ నుంచి వెళ్ళ గొట్టం జరిగింది. అసమయంలో ఓంకార్ ప్రజాలందరి ఒత్తిడి తో 1984 ఫిబ్రవరి 18 వ తేదీన వరంగల్ నగరం లో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ( యంసిపి) ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొద్ది కాలంలోనే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సంబంధాలతో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆప్ ఇండియా (యంసిపిఐ) గా ఏర్పాటు చేయడం జరిగింది అని 2006 లో మరికొన్ని రాష్ట్రాల నుంచి పార్టీ లో చేరికల తో దేశం లో కమ్యూనిస్టు లను ఐక్యం చేయాలని లక్ష్యంతో యంసిపిఐ (యు) గా పని చేస్తున్న క్రమంలో దేశంలో ఉన్న కులం సమస్యను కమ్యూనిస్టు పార్టీ లు విస్మరించి అగ్రవర్ణాల చేతిలో కి దేశ పాలనా పగ్గాలు శాశ్వతంగా చేరడమే కాకుండా కమ్యూనిస్టు పార్టీల్లో బహుజన శక్తుల పొందిక తగ్గటం దేశ సామాజిక ఆర్థిక మూలాలను కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా అవగాహన నుంచి దూరం పెట్టడం దానిలో భాగంగా నే మురళీధరరావు బిసి రిజర్వేషన్ కానీ మండల్ కమీషన్ రిజర్వేషన్ విషయం కమ్యూనిస్టు పార్టీ లు తీసుకున్న తప్పుడు నిర్ణయాలు వలన బహుజన సమాజం యావత్ కమ్యూనిస్టు ఉద్యమం పై వ్యతిరేకంగా మారారన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కమ్యూనిస్టు లు గుడ్డిగా వ్యతిరేకంగా మాట్లాడటం వలన ప్రజలు ఇతర బూర్జువా రాజకీయాలకు లొంగిపోయిన తీరు గమనించిన ఓంకార్ దేశం లో కుల వర్గ జమిలి పోరాటాలు నిర్మించాలని దానిలో భాగంగా నే వర్గ వ్యవస్థలో బాగంమే కుల వ్యవస్థ అని అందుకు నూటికి తొంబై శాతం ఉన్న బహుజన సమాజం అదికారంలోకి రావాలని మహాజన ఫ్రంట్ నిర్మాణం లో బాగం మయ్యారు అన్నారు. భీం రెడ్డి నర్సింహా రెడ్డి సామాజిక న్యాయం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు అని అన్నారు. ఈలాంటి త్యాగధనులు నిర్మాణం కావించిన యంసిపిఐ(యు) నేటికీ ఏ బూర్జువా పార్టీలతో కలువకుండ నిర్మాణం చేసిన కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రారంభ సభ మే 12 న కామ్రేడ్ ఓంకార్ స్మారక స్తూపం వద్ద జరుగుతుంది అని పునర్ నిర్మాణం కోసం సభ నిర్వహణ కోసం దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనే కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య నర్ర ప్రతాప్ కర్ర రాజిరెడ్డి నాగెల్లి కొమురయ్య మాస్ సావిత్రి నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నగర నాయకులు ఐతం నాగేష్ చీపురు ఒదయ్య యెగ్గెని మల్లికార్జున్ నలివెల రవి జటబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు : డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 14( సాక్ష్యం న్యూస్ ) :
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని గౌరవించింది నరేంద్ర మోడీ ప్రభుత్వం అని, అంబేద్కర్ గొప్పతనం ముందు తరాలకు తెలియాలని వారి జీవితానికి సంబంధించిన ఐదు ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం పంచ తీర్థాలుగా ఏర్పాటు చేశారని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ ఆశయాలను సహకారం చేయడం కోసం బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని భారతదేశంలో అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టడం జరిగిందని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆలోచన విధానాలతో భారతదేశ ముందుకు వెళ్లాలని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు. అంబేద్కర్ ఒక బడుగు బలహీన వర్గాలకే కాకుండా అన్ని కులాలు అన్ని మతాలు అన్ని వర్గాలకు చెందినవారని తెలియజేశారు. ఈ దేశంలో అంబేద్కర్ ఆలోచన విధానంతో, మరియు వారి ఆశయాలను సహకారం చేయడం కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పటికీ పనిచేస్తుందని తెలియజేశారు. ఈరోజు కూడా అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలియజేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్



మెంబర్ వడ్డెపల్లి నరసింహారాములు , పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ గారు, ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ , ఖానాపురం మాజీ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ , జిల్లా కౌన్సిల్ మెంబెర్ గంగిడి మహేందర్ రెడ్డి , పొదిల్ల రాంచంధర్ , బిజెపి సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ , శీలం సత్యనారాయణ , కూనమళ్ళ పృథ్వీరాజ్ , పట్టణ ఎస్ సీ మోర్చా అధ్యక్షులు కేశపాక బాబు, బీజేవైఎం జిల్లా నాయకులు కొంకిసా విగ్నేష్ ,జిల్లా మహిళా నాయకురాలు సూత్రపు సరిత , మార్త సంధ్యారాణి , నర్సంపేట నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి నర్సంపేట్ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల పెళ్లి రాము , బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్ , బీజేవైఎం ఖానాపురం మండల అధ్యక్షులు ఆకుల హేమంత్ , ఖానాపూర్ మండల సీనియర్ నాయకులు యాకస్వామి ,నారల్లపురం పాపయ్య , కొరిటాల శ్రీను , సహదేవ్ , బీజేవైఎం ఖానాపురం మండల అధ్యక్షులు ఆకుల హేమంత్ , గోలి యుగేందర్ , బుసాని సుదర్శన్ , కాసుల నాగేంద్రబాబు , ముత్యాల శ్రీనివాస్ ,పొనుగోటి రవీంద్రాచారి , కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ సింగ్ , కందికొండ శ్రీను , కందికొండ ప్రభాకర్ , సామల ప్రవీణ్ , చిలువేరు అన్వేష్ , వేల్పుల విక్రమ్ , పురాని దేవేందర్ , తుత్తూరు రమేష్ , మండవ నరేష్ , బూంది కిరణ్ , ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జనరల్ సెక్రెటరీ గిద్ద కింది ప్రవీణ్ కుమార్

మెదక్ జిల్లా ప్రతినిధి
సాక్ష్యం న్యూస్ 14 ఏప్రిల్
స్థానిక మెదక్ పట్టణ గోల్కొండ వీధిలో




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేస్తూ ఘనంగా ఆయన జయంతి కార్యక్రమాలు జరుపుకున్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జనరల్ సెక్రెటరీ గద్దెకింది ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు బడుగు బలహీన వర్గాల కోసం వారి అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు ప్రపంచ మేధావులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఒకరున్నారు బోధించు సమీకరించు పోరాడు అనే నినాదంతో ముందుకెళ్తూ ప్రజలను చైతన్యం చేస్తూ పీడిత ప్రజల కోసం ఎనలేని కృషి చేసిన మహా ఘనుడు డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ గారు అని అన్నారు సమసమాజ స్థాపిత కోసం ఆయన చేసిన సేవలు మరువలేనటువంటి అన్ని అన్నారు ప్రపంచంలోనే అతి మేధావుల్లో ఒకరైనటువంటి అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి ఆ రాజ్యాంగం ద్వారా ఎన్నో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు ఆయన చదువుకునే రోజుల్లో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా వాటిని లెక్కచేయకుండా ప్రపంచం మొత్తం ఆయన దిక్కు చేసుకున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అస్త్రగల్ల బాలరాజు చెదల్ జానకిరామ్ సిద్ధరాములు గడ్డం ప్రభాకర్ రవి బాలు సురేష్ లక్ష్మణ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

## బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బట్టలు పంపిణీ చేసిన వైట్ అండ్ వైట్ యజమాని గజ్జి మధు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ పట్టణంలో సోమవారం రోజున ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న గుడిసె వాసులకు గ్రీన్ మార్కెట్ వద్ద ఉన్న పేపర్ కార్మికులకు భగత్ సింగ్



చమ్మన్ వద్ద గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గుడిసేవాసులకు పంపిణీ చేసి ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరిపించిన జనగామ అమ్మ ఫౌండేషన్ టీం ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు గారు మాట్లాడుతూ ఈరోజు బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వైట్ అండ్ వైట్ యజమాని గజ్జి మధు గారు మానవత్వంతో పేద కుటుంబాలకు బట్టలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారని సందర్భంగా నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు అదే జనం కోసం జీవిస్తే జనం హృదయంలో నిలిచిపోతావు అనే బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు చిక్కుడు నాగేష్ కాగితాల సాయి ప్రణవ్ కాగితాల వికాస్ ఇస్లావత్ శ్రీకాంత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు మజ్జిగ పంపిణీ

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ పట్టణంలో హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున జనగామ బిఆర్ఎస్ ముస్లిం మైనార్టీ నాయకులు కలిసి జనగామ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు అనంతరం హం సాత్



ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా గారు మాట్లాడుతూ.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అన్ని వర్గాల ప్రజలు ఉన్నత స్థాయిలో ఎదగాలని ఉన్నత చదువులు చదవాలని వారు ఎంతో కృషి చేశారని అందరికీ సమాన హక్కులు కలిగేలా రాజ్యాంగాన్ని రాశారని వారు రచించిన రాజ్యాంగం ద్వారా ముస్లిం మైనార్టీలకు కూడా ఎంతో మేలు జరుగుతుందని కావున అలాంటి మహనీయుని జయంతి సందర్భంగా మా వంతుగా ముస్లిం మైనార్టీ నాయకులము కలిసి ఈరోజు మజ్జిగ పంపిణీ చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందని ఇలాగే ప్రతి సంవత్సరం మా హం సాత్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ సలీం మాజీ టౌన్ అధ్యక్షులు సయ్యద్ జాంగిర్ హుస్సేన్. నాయకులు సాజిద్ భాయ్. షబాబ్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ షకీల్. గులాం భాయ్. అడ్వకేట్ జమాల్ షరీఫ్ గారు. నాయకులు సయ్యద్ కుర్రం హుస్సేన్. రిజ్వాన్. అమీర్. బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణగారు. షఫీ. ఆజాం. ఫజల్. ఫసి. జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ వ్యవస్థాపకులు దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ గారు.మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బి సి ల కోసం "మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :
బి సి ల అభ్యున్నతి కొరకు మన ఆలోచన సాధన సమితి పని చేస్తుందని బి సి కుల సంగాల జనగామ జిల్లా సమన్వయ కర్త కన్న పరశురాములు అన్నారు. బిసి ల కోసం ఈ నెల 15 వ తేదీ ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభకు సంబందించిన పోస్టర్, కరపత్రం ను సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పరశురాములు మాట్లాడుతు బి సి ల సామాజిక, ఆర్తిక, రాజకీయ, సాంస్కృతిక హక్కుల సాధన కోసం వుద్యమిస్తున్న కటకం నర్సింగరావు నేతృత్వంలో ప్రారంభిస్తున్న "మన ఆలోచన సాధన సమితి" ని బి సి లు అందరూ స్వాగతించి సహకరించాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ బి సి కుల సంఘాల యువ నాయకులు మామిండ్ల ఆంజనేయులు, సిద్ధం శివకుమార్, పిట్టల సురేష్ ముదిరాజ్, గునిగంటి రామకృష్ణ, గుజ్జుల కుమారస్వామి కాగితాల అజయ్ సాగర్, నోముల శ్రావణ్, నవీన్ కుమార్, ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము 1991 నుండి 1992 వ సంవత్సరం చదువుకున్న విద్యార్థులు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ము 1991 మరియు1992 సంవత్సరం చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఉ పాధ్యాయులు సమావేశమయ్యారు. 33 సంవత్సరాల పూర్తి చేసుకొన్న సందర్భంగా ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా





విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ ఆ రోజుల్లో కలిసి చదువుకున్న సంతోషాలను తిరిగి తమ గతంపై స్మృతులను మరియు ఒకరికొకరు పరిచాలని ఏర్పరుచుకున్నారు పాఠశాలల రోజులు ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను మరియు ఇతర అనుభవాలను మళ్లీ గుర్తు చేసుకున్నారు తమ పాఠశాల జీవితం సరదాగా ఉండేదని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశం అని సంతోషంగా గడిపారు స్నేహితులను బోధించిన ఉపాధ్యాయులను కలవడం ఇది ఒక అద్భుతమైన అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల విద్యాసాగర్ శ్రీనివాస్ రెడ్డి గోవర్ధన్ వహీద్ ఆంజనేయులు సుజ్ఞానం ప్రభు మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సూరారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని ఘనంగా నిర్వహించారు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో సూరారం గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ శిరీష అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ జెండా ఎగరవేసి పూలమాలవేసి నివాళులర్పించారు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన





దేశానికి అందించిన సేవలు త్యాగాలను మాట్లాడుతూ శిరీష గ్రామపంచాయతీ సెక్రటరీ శిరీష కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మొగ్దం పటేల్ టిఆర్ఎస్ పార్టీ కోఆప్షన్ మెంబర్ సలావుద్దీన్ ఎస్సీ కాలనీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ ప్రవీణ్ కుమార్ ధనరాజ్ శ్రీనివాస్ మచ్చేందర్ నాగేష్ నవాజ్ లింగయ్య బందయ్య తుల్జయ నవీన్ కుమార్ పవన్ అశోక్ రాజు ప్రసాద్ అంబేద్కర్ యూత్ చిన్నపెద్ద తేడా లేకుండాఅంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు

## జర్నలిస్ట్ లకు డబుల్ బెడ్రూమ్స్ కేటాయించే వరకు పోరాడుతాం

### తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల నిరహార దీక్ష

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :
యూనియన్ సంఘాలకు అతీతంగా కూడు గూడు జర్నలిస్టుల హక్కుల కోసం చేస్తున్న నిరాహార దీక్షకు బిఆరెస్, బీజేపీ నాయకుల మద్దతుతో పాటు ఎవరు కలిసొచ్చినా స్వాగత్తిస్తామని తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు ముక్త కంఠంతో తెలిపారు. సోమవారం ఉ దయం వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి బైక్ ర్యాలీతో దీక్షా శిబిరానికి చేరుకొని మరణించిన జర్నలిస్టులకు నివాళులు అర్పించి దీక్ష ప్రారంభించడం జరిగింది. నిరాహార దీక్షలో బిఆరెస్ , బిజెపి, యూనియన్ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జర్నలిస్టు వక్తలు మాట్లాడుతూ డబుల్ బెడ్రూమ్స్ సాధించే వరకు న్యాయ పోరాటం, నిరసన దీక్షలు చేస్తామని అందులో భాగంగా సోమవారం మంగళవారం బుధవారం మూడు రోజుల దీక్షలు ఉంటాయని తెలిపారు. ఈ న్యాయ పోరాటం జర్నలిస్టుల దీక్షలో తప్పుడు ప్రచారం చేయడం హేయమైన చర్యగా పరిగణలోకి



తీసుకుంటామని కనీస హక్కుల సాధన పోరాటంలో రాజకీయ రంగు కావాలని అంటిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జర్నలిస్టుల హక్కుల కోసం కలిసొచ్చే పార్టీలకు యూనియన్లకు అతీతంగా స్వాగతిస్తున్నామని అసత్య ప్రచారాలు బురదజల్లే ఆలోచనలు మానుకోవాలని కొందరి నాయకులకు దీక్ష శిభిరం నుండి సూచించారు. మా ప్రయత్నం ఫ్లాట్లు, డబుల్ బెడ్రూమ్స్, కనీస హక్కులు సాధన కోసమేనని అందులో ఎక్కడ పదవులు అధికారం లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమాలు వరంగల్ తూర్పు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ లో భాగంగా శివంపేట మండలంలో పాదయాత్ర!!

సాక్ష్యం న్యూస్, శివంపేట..
శివంపేట్ మండలం చిన్న గొట్టి ముక్కల భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు. .





కుడలి వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా పూలమాలతో నివాళులు అర్పించారు.
శివంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ మరియు పిసిసి ఆదేశాల మేరకు చిన్న గొట్టిముక్ల ప్రధాన రహదారి నుండి గోమారం గ్రామం వరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా చిన్న గొట్టుముక్కల పాదయాత్రలో భాగంగా చెన్నాపూర్ గోమారం గ్రామాలలో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి విలేకరుల సమావేశంలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని కుల గణన నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం కల్పించిన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.
గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు రాజు యాదవ్ ఇంట్లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిని రెడ్డి, మరియు మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి భోజనం చేశారు. మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి ఆధ్వర్యంలో నాయకులకు కార్యకర్తలకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి, శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, చింతల కర్ణాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీకాంతం, కమలాపూర్ సింగ్, బండారి గంగాధర్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, సుధీర్ రెడ్డి, మరియు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బల్దియా ప్రధాన కార్యాలయం లో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన మేయర్ కమిషనర్

### బల్దియా జే ఏ సి ఆధ్వర్యం లో అంబేద్కర్ జయంతి వేడుకలు

వరంగల్ ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ )
భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మేయర్ కమిషనర్ లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశం లో మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానించినందుకు వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలుతెలియజేస్తున్నట్లు తెలిపిన మేయర్ తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు పరచడం జరుగుతుందని పార్లమెంటులో కూడా ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేసేలా చూడాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల అందరికీ కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి చేశారని అన్ని వర్గాల ప్రజలు అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఈనాడు అన్ని రకాల ప్రజలు రాజ్యాధికారంసాధిస్తున్నారంటే అందుకు కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అని యువత కూడా



ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రస్తుతం సిద్ధించిన తెలంగాణ ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్స్ వల్లనే సాధ్యమైందని మేయర్ అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల నేడు సమాజం లో అనేకమంది ఉన్నత స్థితిలో ఉన్నారని సమర్థవంత పరిపాలన సాగాలంటే అందుకు దిక్సూచి రాజ్యాంగ మేనని అందరికీ రాజ్యాంగ ఫలాలు దక్కేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు బోట్ల రమేష్ కోశాధికారి స్వర్జన్ రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు భాస్కర్ ప్రధాన కార్యదర్శి బాలు నాయక్ బోట్ల బిక్షపతి తో పాటు అదనపు కమిషనర్ జోనా సెక్రటరీ అలివేలు సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి హెచ్ ఓ రమేష్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ జే ఏ ఓ సరిత వివిధ విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం యువతకు ఒక వరం

### ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్

నర్సంపేట ఏప్రిల్ 14( సాక్ష్యం న్యూస్ ) :
నర్సంపేట పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికే ఆదర్శం అని, ప్రతీ ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడిచి, మంచిగా విద్యను అభ్యసించి యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రపంచ దేశాలకు భారత దేశ పేరు ప్రతిష్టలను చేరవేయాలని, ఆయన రాసిన రాజ్యాంగం నేటి యువత వరంగా భావించాలని,



రాజ్యాంగాన్ని సరైన మార్గంలో యువత ఉపయోగించుకోవాలని యువతకు పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శశి, శ్రీకాంత్ , అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పోత లింగం బొడ్రాయి వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్

అల్వాల్ ఏప్రిల్ 14 (సాక్ష్యం న్యూస్)
133 డివిజన్ మచ్చ బొల్లారం మార్కెట్ సమీపంలోని బొడ్రాయి, పోత లింగం వార్షికోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు



స్వీకరించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డోలి రమేష్, పవన్, డప్పు రాజు, మధు, సూరి, శంకర్ రెడ్డి, జావీద్, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం గడువుపొడిగింపు!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువును ఏప్రిల్ 24 వరకు తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గడువు పెంచిందని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు. ఈ అవకాశాన్ని శివంపేట మండలంలోని వివిధ గ్రామాల యువతి యువకులు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## రాజీవ్ యువ వికాసం గడువుపొడిగింపు!



సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువును ఏప్రిల్ 24 వరకు తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గడువు పెంచిందని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ అన్నారు. ఈ అవకాశాన్ని శివంపేట మండలంలోని వివిధ గ్రామాల యువతి యువకులు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ జీవిత చరిత్రను అధ్యాయనం చేసి స్ఫూర్తి పొందుదాం

### జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 సాక్ష్యం న్యూస్
రాజ్యాంగ నిర్మాత, వెనకబడిన వర్గాల ఆశ పెన్నిధి డా. భీమ్ రావ్ అంబేద్కర్ జీవిత చరిత్ర ను ప్రతి పౌరుడు అధ్యాయనం చేసి స్ఫూర్తి పొందాలని జిల్లా



గ్రంథాలయం మాజీ చైర్మెన్, బీ ఆర్ ఎస్ జిల్లా నాయకులు గుడిపూడి నవీన్ రావు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదరికం, అంటరాని తనం, సామాజిక వెనుకబాటు నిర్మూలనకు కేవలం విద్యతోనే సాధ్యం అని ఉన్నత చదువులు చదివి దేశ రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలు నేడు వెనుకబాటు కు గురైన పేదలకు వెలుగులు కలుగిస్తున్నట్లు వెల్లడించారు. నేటి తరం యువత మహనీయుల జీవిత చరిత్రను విధిగా అధ్యాయనం చేసి వివక్ష లేని సమాజం లో బాగా స్వాములు కావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కౌన్సిలర్ ఎడెల్లి పరుశరా ములు, సైదులు, వీరబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ

### అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ కరపత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి.. ఈ నెల 14 నుండి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు

వరంగల్ ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ )
అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ %a% సివిల్ డిఫెన్స్ విభాగం ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్ని మాపక వారోత్సవాల నేపథ్యం లో వరంగల్ జిల్లా ఆధ్వర్యం లో రూపొందించిన పోస్టర్ (గోడ పత్రిక) పాంప్లెంట్ (కరపత్రం) ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఒక అతి చిన్న నిప్పురవ్వను అలక్ష్యం చేసినా అది మనకు అతి ఘోరమైన ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించవచ్చని, దేశసంపద ధ్వంసం కావచ్చని కాబట్టి అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని సూచించారు. ఏదైనా అగ్ని ప్రమాదము సంబంధించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని అరికట్టొచ్చని ముఖ్యంగా గృహిణులు దేవుని వద్ద దీపాలు పెట్టే



క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్ హాస్పిటల్స్ ఇండస్ట్రీస్ లలో అగ్నిమాపక విభాగం వారు జాగ్రత్తలను సూచిస్తారని నిర్మాణాలు చేపట్టే క్రమంలో ఖచ్చితంగా వారు సూచించే పద్ధతులను పాటించాల్సి ఉంటుందని అగ్ని ప్రమాదాలుసంభవించినపుడు దాన్ని అరికట్టడానికి ఫైర్ ఫైటింగ్ వంటి ప్రక్రియల ద్వారా అగ్ని కీలలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపడతారని అన్నారు. వేసవి కాలం నేపథ్యం లో అగ్ని ప్రమాదాలు సంబంధించే అవకాశం ఎక్కువగా ఉ ంటుందని ఇందుకు సంబంధించి అగ్నిమాపక విభాగం వారు రూపొందించిన కరపత్రాలు గోడపత్రాల ద్వారా ప్రజలు అవగాహన పొంది ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కార్పొరేటర్ లు ప్రవీణ్ కుమార్ భోగి సువర్ణ సురేష్ దిడ్డి కుమారస్వామి డిఎఫ్ఓ కే వి సతీష్ కుమార్ ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు జమేధార్ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగనిర్మాత,భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లారఘునాథపల్లి మండల చౌరస్తాలో సోమవారం రోజున అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రఘునాథపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ సందర్భంగారమేష్ యాదవ్ గారుమాట్లాడుతూ.అణగారిన వర్గాలకి



ఎదురయ్యే ఇబ్బందులను దశాబ్దాల క్రితమే ఆలోచించి అద్భుతమైన రాజ్యాంగాన్ని తయారుచేసిన గొప్ప మేధావి అంబేద్కర్ అని వారాల రమేష్ యాదవ్ గారు కొనియాడారు.చిన్న రాష్ట్రాల ఏర్పాటు ద్వారానే అభివృద్ధి సాధ్యమనే అంబేద్కర్ మాటల మార్గదర్శకంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అంబేద్కర్ మార్గదర్శనం,ఆలోచనల స్ఫూర్తితోనే ముందుకెళ్లిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గూడ కిరణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ శాగా నాగరాజు. ఎర్రగడ్డ తండా మాజీ ఉప సర్పంచ్ ఈరన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సాగ సురేష్, సంఘీ రాజు, కాదారి సురేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 134వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

సికింద్రాబాద్, సాక్ష్యం ఏప్రిల్ 14
తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరమ్ టిడిఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు



విజయ్ నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ 134వ జయంతిని అతిపెద్ద అంబేద్కర్ ఫోటో కేక్ కట్ చేసి, ఘనంగా పూలమాలతో సత్కరించి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ ఒకవైపు ఉస్మానియా యూనివర్సిటీ అంబేద్కర్ జయంతి ఉత్సవ అట్టహాసంగా చేస్తూ మరోవైపు విద్యార్థుల భావ ప్రకటన స్వేచ్ఛను, ప్రాథమిక హక్కులను భంగం కలిగించేలా తీసుకువచ్చిన యూనివర్సిటీ సర్కులర్



ను భారత రాజ్యాంగంపై గౌరవం ఉంటే గనక వెంటనే వెనక్కి తీసుకోవాలని, అలాగే ఇప్పుడున్న ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నాయి, ఈ తరుణంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉందని తెలియజేశారు, మరి రాబోయే రోజుల్లో బహుజనుల రాజ్యాధికారం కోసం ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీలు వర్గాలు ఐక్యమై రాజ్యాధికారం సాధించే విధంగా ముందుకు సాగాలన్నారు. రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలైనా టి డి ఎస్ ఎఫ్ ముందుండి పోరాటం చేసి సాధిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ ఫోరం కార్యదర్శి కరణ్, సిఐటియు నాయకులు మహేందర్, టిడిఎస్ఎఫ్ జాయింట్ సెక్రెటరీ కోట ప్రభాకర్, ట్రెజరీ కుమ్మరి అనిల్ కుమార్, గోపాల్, శ్రావణ్ నాయక్, ధనుంజయ్, వెంకట్ నాయక్ వివిధ విద్యార్థి సంఘాలు భారీ ఎత్తులో పాల్గొన్నారు.

## శాంతినగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, సాక్ష్యం ఏప్రిల్ 14:
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని లాలాపేట్ శాంతినగర్



అంబేద్కర్ విగ్రహానికి మహేష్,నరేష్,సందీప్, ముత్యం, విక్రమ్ లు పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి పాటుబడిన అంబేద్కర్ ను స్మరించు కోవాలన్నారు.

## శాంతినగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, సాక్ష్యం ఏప్రిల్ 14:
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగి తుమ్మ గళ్ళ వీరబాబు, తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇరుగు జగదీష్, అడ్లూరి జ్ఞానేశ్వర్, ఫిలిం ఆర్టిస్ట్ లాలాపేట్ సాయి, ఎర్ర నాగు తో పాటు పలువురు పాల్గొన్నారు.



# పేదవాడి గొంతుక భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఆర్థిక,సామాజిక,రాజకీయ స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి

### ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
ఏప్రిల్ 14 సాక్ష్యం న్యూస్:
భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి ఉదయం కోర్టు సెంటర్లో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్ప వ్యక్తి మానవతావాది పేదవాడి గొంతుక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు, ఆయన రచనల ద్వారా భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో భారత దేశ చరిత్రలో పెను విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన అంబేద్కర్ అందరివారు అని అన్నారు, మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారి వారికి రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందని అన్నారు తద్వారా ఎవరికి అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు, గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు, బహుజనులు అందరూ సమిష్టిగా ఉండి విద్య ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు, వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు స్థలం కేటాయించాలని సూచించారు, అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు, ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి, గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్పై పాటలు



పాడారు, బి .ఆర్ అంబేద్కర్ బర్త్ డే కేక్ కట్ చేసారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ళ పిరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుడ్డేల రామ్మూర్తి, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డు పెళ్లి ఉపేందర్, మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, నాసర్, భీమా నాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్, చిట్టి మల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సిహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఓయూ నుంచి బషీర్ బాగ్ వరకు బైక్ ర్యాలీ

సికింద్రాబాద్, సాక్ష్యం ఏప్రిల్ 14
బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బహుజన సమతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతమల్ల శోభన్ బాబు జెండా రానున్న రోజుల్లో కేంద్రంలో ఉన్న బిజెపిని ప్రాల దోసి భారత రాజ్యాంగము



బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుంచి బాబు జగ్జీవన్ రావు విగ్రహం బషీర్బాగ్ వరకు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన షూట్లు బూట్లు జై భీమ్ ర్యాలీకి సంఘీభావంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ మాట్లాడుతూ బిజెపి పాలనలో భారత రాజ్యాంగం ప్రమోదంలో ఉందని భారత రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలపై ఎంతైనా ఉందని అన్నారు. అమలుపరిచే పార్టీలకు అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ చెవుల కిషన్, బి ఎస్ ఎఫ్ ఓ యు నాయకులు వరప్రసాద్, ఉదయ్, రహీం, సైదులు, రాజు నాయక్,బ్రహ్మేందర్, పోతుగంటి భరత్, తదితరులు పాల్గొన్నారు.

## మనుస్మృతిని రాజ్యాంగంతోనే ఎదుర్కొంటాం : కూచిపూడి బాబురావు

### మనుస్మృతిని జ్యోతిరావుఫూలే తీవ్రంగా ఖండించారు : సామ్యూల్ ఆనంద్ కుమార్

### దేశ ప్రధానే ప్రపంచ పురోహితుడిగా : డా “ పులుగుజ్జు సురేష్

### మనువాదమే రూపం మార్చుకుంది : కొత్తపల్లి విజయ్ కుమార్

బ్యూరో ఇంచార్జ్,సాక్ష్యం :
ప్రకాశంజిల్లా కంభం పట్టణంలో ఉదయగిరి బృందావనం గార్డెన్ లో పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా ఆధ్వర్యంలో పి.ఏ.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు “ కొత్తపల్లి విజయ్ కుమార్ “ నేతృత్వంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత అదనపు డీజీపీ “ కూచిపూడి బాబురావు “ ,విశ్రాంత ఐఏఎస్ “ ఇందుపల్లి సామ్యూల్ ఆనంద్ కుమార్ “ , మరియు ప్రముఖ సామాజిక,రాజకీయ విశ్లేషకులు,బిర్సాముండా జాతీయ అవార్డు గ్రహీత,పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా వ్యవస్థాపకులు “ డా “పులుగుజ్జు సురేష్ “ లు పాల్గొన్నారు.ముందుగా కంభం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.అనంతరం డప్పుచర్మకారుల వాయిద్యాల మధ్య పి.ఏ.ఎఫ్ బృందం ర్యాలీగా బయలుదేరి సమావేశ ప్రాంగణంలోకి చేరుకొని కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.ఈ సందర్భంగా “ కూచిపూడి బాబురావు “ మాట్లాడుతూ ‘ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ‘ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు.సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు.ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. అలాగే “ ఒక బాలిక వివాహానికి ముందు తండ్రి సంరక్షణలో,వివాహం తర్వాత భర్త సంరక్షణలో,భర్త మరణాంతరం పిల్లల సంరక్షణలో ఉండాలి.ఆడవాళ్లను ఎప్పుడూ స్వతంత్రంగా ఉంచరాదు “అంటుంది మనుస్మృతిలో అయిదో అధ్యాయంలోని 148వ శ్లోకం లెక్కించబడిందంటూ,” అంబేద్కర్ మనుస్మృతిని తగలబెట్టి, అందరికీ సమానమైన హక్కులున్న ‘ భారత రాజ్యాంగాన్ని ‘ కానుకగా ఇచ్చారంటూ అయిదువేల ఏళ్ల నాటి అభిప్రాయాలను నేడు అమలు చేయాలని చూస్తే దాన్ని మళ్లీ తగలబెడతాం” అంటూ ఆయన పేర్కొన్నారు.అనంతరం “ ఇందుపల్లి సామ్యూల్ ఆనంద్ కుమార్ “ మాట్లాడుతూ “మనుస్మృతిని మొదట సవాలు చేసింది మహాత్మా జ్యోతిరావు ఫూలే అంటూ, ఆనాడు ఆయన వ్యవసాయ కూలీలు,నిరుపేద రైతులు,ఇతర పేదవారు, సమాజంలో దోపిడీకి గురవుతున్నవారిని చూశాక ఆయన




బ్రాహ్మణులను,వ్యాపార వర్గాలను తీవ్రంగా విమర్శించడం ” వంటి చర్యలు శతాబ్దాల క్రితమే మొదలైంది అన్నారు.తదుపరి “ డా “పులుగుజ్జు సురేష్ “ ఇరవై ఒకటవ శతాబ్దపు మనుషుల గురించి మనం ఆందోళన పడాల్సి వస్తోందన్నారు.
నేడు భారతదేశం చాలా ప్రమాదంలో ఉందన్నారు.ఆవు పేడ తిని,ఆవు మూత్రం తాగే పవిత్రభూమిగా ఈ దేశాన్ని మార్చేసిన తర్వాత,అసలు ఎప్పటికైనా భారతదేశం ప్రజలు స్పృహలోకి వస్తారా..? మనువాద ప్రభావంలో పూర్తిగా పడిపోయిన ఈ దేశ ప్రధానే పరిపాలన,అభివృద్ధి,విద్య, ఉద్యోగాల విషయం మరిచిపోయి,తనే స్వయంగా దేవాలయాల ప్రారంభోత్సవాలు చేస్తూ,ప్రపంచ పురోహితుడిగా దేశాలు తిరుగుతున్నాడు.సముద్రంలోకి దిగి,శ్రీకృష్ణుడి ద్వారక సందర్శించి వచ్చానని,తన జన్మ ధన్యమైందని ప్రకటించు కున్నాడు.చదువు, వివేకం లేని వారిని ఎన్నుకుని అధికారమిచ్చి అక్కడ కూచోబెడితే జరిగేది ఇంతకన్నా ఎక్కువ ఏముంటుందన్నారు..?దేశ ప్రజలు విజ్ఞత కోల్పోయి మూర శిఖామణులను ఎన్నుకుంటూ అలాంటివారికి భజన చేస్తూ ఉంటే దేశం ఏమైనా జపాన్‌లా ముందుకుపోతుందా..?దక్షిణ కొరియా, కెనడా,ఆస్ట్రేలియాల వలె విద్యారంగంలో ఏమైనా ముందు నిలుస్తుందా..?మూరు ల బలాన్ని తక్కువగా అంచనా వేయకుడదు. కానీ మన వివేకానికి పదును పెడితే,దాన్ని ఎదుర్కొని అదుపు చేయగలం.మనందరం ఇక్కడే ఈ దేశ పౌరులుగా ఉన్నాం కాబట్టి, మనవంతు కృషి మనం చేస్తూనే ఉండాలన్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ లాయర్ ఉదయగిరి మల్లిఖార్జున,కంభం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అక్బర్ ,పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర మీడియా ఇంచార్జ్ కంచర్ల నాగేశ్వరరావు గౌడ్ , బింగి బుజ్జి యద్దనపూడి నవీన్,శేఖర్,చాట్ల పవన్ ,సి హేచ్ పేతురు,చేబ్రోలు ఇజాజ్, తిరుపతి వినోద్ చల్లగాలి రాజు,ఓబయ్య, వినుకొండ ప్రభాకర్,కందుల రమేష్,మందా. మరియబాబు,ముడమంచు.గురవయ్య యాదవ్ ,ఇంగ్లీష్ అధ్యాపకులు చంటి తదితరులు పాల్గొన్నారు.

# చర్యలు ఉండవా...!

శేరిలింగంపల్లి, సాక్ష్యం
శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో సర్కిల్ 20 కొండాపూర్ డివిజన్ శ్రీరాం నగర్ ఏ బ్లాక్ లో ప్లాట్ నంబర్ 19,20లోని నిర్మించిన భవనం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని పలువురు ఆరోపిస్తున్నారు. శ్రీరామ్



నగర్ ప్రధాన రహదారిపై పార్కింగ్ లేకుండా నిర్వహిస్తున్న అక్రమ కట్టడం పై శేరిలింగంపల్లి మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం తో రెచ్చిపోతున్న నిర్మాణదారుడు సెల్లార్ అనుమతులు లేకున్నా అధికారులు ఎలా అనుమతి ఇచ్చారనే విమర్శలు వస్తున్నాయి. ఐటి కారిడార్ కావడంతో శ్రీరాంనగర్ లో ట్రాఫిక్ విపరీతంగా ఉంటుందనీ ఇలాంటి ప్రాంతంలో కూడా పార్కింగ్ వసతి లేకుండా వాణిజ్య అనుమతులకి మించి అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న చర్యలు ఎందుకు లేవని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవన అనుమతులకు విరుద్ధంగా భవన యజమాని సెల్లార్ తో పాటు రెండు అదనపు స్లాబులు పెంట్ హౌస్ ఎలాంటి అనుమతి లేకుండా వేసినా కూడా శేరిలింగంపల్లి పట్టణ విభాగం అధికారులు అటువైపు చూడడంలేదని, మామూళ్లు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య సముదాయం నిర్మిస్తున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. పలు పత్రికల్లో కథనాలు ప్రచురించిన చర్యలు తీసుకోకపోవడం వెనక రహస్యం ఏంటని కాలనీ వాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీనియర్ నాయకులు సాయిబాబా

సికింద్రాబాద్, సాక్ష్యం, ఏప్రిల్ 14
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ శాంతినగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు నాగులూరి సాయిబాబా పాల్గొన్నారు. అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. మహేందర్, ప్రధాన కార్యదర్శి గడ్డం గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఏ.ఆర్ యాదగిరి, సి. సత్యనారాయణ, ఎస్ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు జి. శ్రీనివాస్ రావు, ఆర్. సురేందర్, బి. మధు, సంయుక్త కార్యదర్శులుగా బి.ఎమ్. ప్రభాకర్, బి. కృష్ణకుమార్, పి. వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జి. శ్రీహరి, ఎస్. మురళి కృష్ణ, ఏ. ఆర్ శంకర్,జి. ప్రదీప్ కుమార్ టి కిరణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 14, సాక్ష్యం :
హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో డాక్టర్.బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముషీరాబాద్ నియోజకర్గం రాంనగర్ కృష్ణానగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బస్తీ అధ్యక్షుడు వై.శాంతికుమార్ హాజరై



అంబేద్కర్ విగ్రహానికి, ఆ పక్కనే ఉన్న బాబూ జగ్జీవవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బస్తీ ఉపాధ్యక్షుడు, పోచమ్మ గుడి చైర్మన్ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి స్వామిరావు, కోశాధికారి సుదర్శన్, రాము, నవీన్, నరేష్, బస్తీవాసులు పాల్గొన్నారు.

# లఖ్‌నవూపై చెన్నై విజయం



ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తమ పరాజయాల పరంపరకు బ్రేక్ వేసింది. వరుసగా ఐదు పరాజయాల తర్వాత రెండో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో సోమవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ(11 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 26 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెన్నై సూపర్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 166 పరుగులు చేసింది. రిషభ్ పంత్(49 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిచెల్ మార్ష్(25 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30), అబ్దుల్ సమద్(11 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) కీలక ఇన్నింగ్స్ ఆడారు. చెన్నై బౌలర్లలో రవీంద్ర జడేజా(2/24), మతీష పతీరణ(2/45) రెండేసి వికెట్లు తీయగా.. ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్ చెరో వికెట్ పడగొట్టారు.అనంతరం చెన్నై సూపర్ కింగ్స్ 19.3 ఓవర్లలో 5 వికెట్లకు 168 పరుగులు చేసి గెలుపొందింది. ధోనీతో పాటు శివమ్ దూబే(37 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43 నాటౌట్), రచిన్ రవీంద్ర(22 బంతుల్లో 5 ఫోర్లతో 37), అరంగేట్ర ప్లేయర్ షేక్ రషీద్(19 బంతుల్లో 6 ఫోర్లతో 27) రాణించారు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో రవి బిష్ణోయ్(2/18) రెండు వికెట్లు తీయగా.. దిగ్వేజ్ రతి, ఆవేశ్ ఖాన్, ఎయిడెన్ మార్క్‌రమ్ తలో వికెట్ తీసారు. సీఎస్‌కే ఓటమి ఖాయమనుకున్న పరిస్థితుల్లో ధోనీ దూకుడుగా ఆడి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.లక్ష్యచేధనలో సీఎస్‌కేకు ఓపెనర్లు షేక్ రషీద్, రచిన్ రవీంద్ర శుభారంభం అందించారు. ముఖ్యంగా అరంగేట్ర ప్లేయర్, తెలుగు తేజం షేక్ రషీద్ దూకుడుగా ఆడాడు. 6 బౌండరీలతో వేగంగా పరుగులు రాబట్టాడు.

అయితే అతన్ని ఆవేష్ ఖాన్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చడంతో తొలి వికెట్‌కు నమోదైన 52 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి రాహుల్ త్రిపాఠి రాగా.. నిలకడగా ఆడుతున్న రచిన్ రవీంద్రను ఎయిడెన్ మార్క్‌రమ్ ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వరుస విరామాల్లో చెన్నై సూపర్ కింగ్స్ వికెట్లు కోల్పోయింది. రాహుల్ త్రిపాఠి(9)ని రవి బిష్ణోయ్ రిటర్న్ క్యాచ్‌గా ఔట్ చేయగా.. రవీంద్ర జడేజా(7) రవి బిష్ణోయ్ పెవిలియన్ చేర్చాడు. లక్నో బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేయడంతో ఒత్తిడికి గురైన విజయ్ శంకర్(9) భారీ షాట్ ఆడబోయి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో చెన్నై 111 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. క్రీజులోకి వచ్చిన ధోనీ.. ఆవేశ్ ఖాన్ వేసిన 16వ ఓవర్‌లో వరుసగా రెండు బౌండరీలు బాది జోరు కనబర్చాడు. ధోనీ వచ్చి ఉత్సాహమో ఏమో తెలియదు కానీ.. అప్పటి వరకు తీవ్రంగా ఇబ్బంది పడిన శివమ్ దూబే దూకుడుగా ఆడాడు. శార్దూల్ వేసిన 17వ ఓవర్‌లో శివమ్ దూబే ఓ బౌండరీ బాదగా.. ధోనీ సిక్సర్ కొట్టాడు.

ఆవేశ్ ఖాన్ వేసిన 18వ ఓవర్‌లో ధోనీ ఫోర్ కొట్టగా దూబే మూడు బాల్స్‌ను డాట్ చేశాడు. కానీ శార్దూల్ ఠాకూర్ వేసిన 19వ ఓవర్‌లో శివమ్ దూబే వరుసగా 4, 6 బాదగా.. ధోనీ ఇచ్చిన క్యాచ్‌ను రవి బిష్ణోయ్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో ధోనీ ఆఖరి బంతిని బౌండరీకి తరలించి సీఎస్‌కే విజయాన్ని ఖాయం చేశాడు. ఆఖరి ఓవర్‌లో చెన్నై విజయానికి 5 పరుగులు అవసరమవ్వగా.. శివమ్ దూబే బౌండరీ బాది విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ ఇద్దరూ 6వ వికెట్‌కు అజేయంగా 57 పరుగులు జోడించారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్‌కు తొలి ఓవర్‌లోనే బిగ్ షాక్ తగిలింది. ఖలీల్ అహ్మద్ వేసిన తొలి ఓవర్‌లోనే ఎయిడెన్ మార్క్‌రమ్(6) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్(8)ను అన్షుల్ కంబోజ్ ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్‌తో కలిసి మిచెల్ మార్ష్ చెలరేగాడు. ఖలీల్ బౌలింగ్‌లో మార్ష్ 4, 6 బాదగా.. పంత్ ఓ ఫోర్ కొట్టాడు. దాంతో పవర్ ప్లేలో ఢిల్లీ 2 వికెట్లకు 42 పరుగులే చేసింది. అనంతరం పంత్ ఓ భారీ సిక్సర్ కొట్టగా.. నూర్ అహ్మద్ కట్టడిగా బౌలింగ్ చేశాడు. దూకుడుగా ఆడే ప్రయత్నం చేసిన మిచెల్ మార్ష్‌ను జడేజా క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 50 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.క్రీజులోకి వచ్చిన ఆయుష్ బదోని 2 సిక్సర్లతో పాటు ఓ బౌండరీ బాది దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనికి మూడు లైఫ్స్ లభించాయి. పతీరణ బౌలింగ్‌లో అతను క్యాచ్ ఔట్ అవ్వగా.. అది నో బాల్ అయ్యింది. ఇదే ఓవర్‌లో రెండో బౌన్సర్ కావడంతో అంపైర్లు భుజం హైట్‌ను మాత్రమే పరిగణలోకి తీసుకొని నో బాల్ ఇచ్చారు. ఆ తర్వాత జడేజా బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోగా.. అంపైర్ ఔటిచ్చాడు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేసిన అతను ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. రివ్యూలో బంతి గ్లౌవ్స్‌ను తాకినట్లు తేలింది. ఆ తర్వాత ఓ రనౌట్ అవకాశం చేజారింది.ఇదే ఓవర్ ఆఖరి బంతికి ఆయుష్ బదోని స్టంపౌటయ్యాడు. అబ్దుల్ సమద్‌తో కలిసి పంత్ జట్టును ముందుకు నడిపించాడు. సమద్ ఓ భారీ సిక్సర్ బాదగా.. పంత్ పతీరణ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లు కొట్టి 42 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఖలీల్ అహ్మద్ బౌలింగ్‌లో సిక్సర్ బాదిన పంత్.. అదే జోరులో ఓ క్యాచ్ ఇచ్చాడు. కానీ షేక్ రషీద్ నేలపాలు చేశాడు. ఆఖరి ఓవర్‌లో అబ్దుల్ సమద్ రనౌటవ్వగా.. పంత్ క్యాచ్ ఔటయ్యాడు. బౌండరీ బాదిన శార్దూల్ ఠాకూర్.. ఆఖరి బంతికి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో లక్నో 166 పరుగులకే పరిమితమైంది.



## రోహిత్ శర్మ 'గేమ్‌ఛేంజర్'

కంటెంట్ ఉన్నోడు డగౌట్‌లో కూర్చున్నా సరే, మ్యాచ్ ఫలితాన్ని మార్చేస్తాడు' అనే డైలాగ్ రోహిత్ శర్మకు సరిగ్గా సెట్ అవుతుందేమో! ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో సరిగ్గా ఇదే జరిగింది. విజయం దిశగా దూసుకుపోతున్న ఢిల్లీకి, మాస్టర్‌మైండ్ రోహిత్ శర్మ తన కెప్టెన్సీ అనుభవంతో డగౌట్‌లో కూర్చొనే చెక్ పెట్టాడు. ఫలితంగా మ్యాచ్ ముంబయివైపు తిరిగింది.206 పరుగులు లక్ష్య ఛేదనను ఢిల్లీ ఘనంగానే ఆరంభించింది. ఇక చివరి 30 బంతుల్లో విజయానికి 48 పరుగులు కావాలి. క్రీజులో కేఎల్ రాహుల్, అశుతోష్ శర్మ ఉన్నారు. ఈ దశలో ఢిల్లీ ఈజీగా గెలిచేస్తుందని అందరూ అంచనా వేశారు. కానీ, అక్కడే మ్యాచ్ మలుపు తిరిగింది. డగౌట్‌లో కూర్చొని ఉన్న రోహిత్ కోచ్ జయవర్ధనే, పరాస్ మాంబ్రేతో మాట్లాడి లెగ్ స్పిన్నర్‌తో బౌలింగ్ చేయించి ఫలితం రాబట్టవచ్చని సలహా ఇచ్చాడు . వెంటనే ఆ ఓవర్ కర్ణ్ శర్మతోనే చేయించాలని అక్కడి నుంచే కెప్టెన్ హార్దిక్‌కు సైగ చేశాడు. 16వ ఓవర్లో బంతి అందుకున్న కర్ణ్ తొలి రెండు బంతుల్లో రెండు సింగిల్సే ఇచ్చాడు. ఇక మూడో బంతిని టాస్ వేయగా క్రీజులో ఉన్న రాహుల్ స్వీప్ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ బంచి బ్యాట్ అంచున తాకి అమాంతం అక్కడే గాల్లోకి లేచింది. చురుగ్గా స్పందించిన కర్ణ్ క్యాచ్ అందుకున్నాడు. దీంతో ఢిల్లీ ఆరో వికెట్ కోల్పోయింది. అంతే మ్యాచ్ అక్కడే ముంబయి వైపు తిరిగింది. ఇక చివర్లో ముంబయి కళ్లు చెరిదే ఫీల్డింగ్‌తో వరుస రనౌట్‌లు చేసి ఢిల్లీని 193 పరుగులు ఆలౌట్ చేసింది. దీంతో 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. అలా మాజీ కెప్టెన్ రోహిత్ డగౌట్‌లో కూర్చొనే మ్యాచ్ ఫలితం మార్చేశాడు. పరాగ్ మాంబ్రే కూడా హిట్‌మ్యాన్‌ను మెచ్చుకున్నాడు. ఇక బౌలింగ్‌లో మార్పులు సూచిస్తూ తనదైన మార్క్ చూపించాడంటూ నెటిజన్లు హిట్‌మ్యాన్‌ను ప్రశంసిస్తున్నారు. 'రోహిత్ మాస్టర్‌మైండ్', 'కెప్టెన్సీ నుంచి రోహిత్‌ను తీసేసినా, నాయకుడి లక్షణాలు తీయలేరు', '5 టైటిళ్లు ఊరికే రాలేదు' అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

# షేక్ రషీద్ అందరిలా కాదు: ధోనీ

చెన్నై సూపర్ కింగ్స్ యువ బ్యాటర్, తెలుగు తేజం షేక్ రషీద్‌పై ఆ జట్టు కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ప్రశంసల జల్లు కురిపించాడు. షేక్ రషీద్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని కొనియాడాడు. అతను అందరిలా కాదని, తనదైన షాట్లతో బౌలర్లపై ఆధిపత్యం చెలాయించే ఆటగాడని ప్రశంసించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. వరుసగా 5 పరాజయాల తర్వాత విజయాన్నందుకుంది. ఈ మ్యాచ్‌తోనే గుంటూరు కుర్రాడైన షేక్ రషీద్ ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేశాడు.

ఫస్ట్ మ్యాచ్‌లోనే ఈ 20 ఏళ్ల కుర్రాడు అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై సంతోషం వ్యక్తం చేసిన ధోనీ.. ఈ విజయం తమ జట్టు ప్రయాణాన్ని మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. బౌలింగ్ విభాగం అద్భుతంగా రాణించిందని చెప్పిన ధోనీ.. బ్యాటింగ్‌లో ఇంకా మెరుగైన ప్రదర్శన చేయాలని అభిప్రాయపడ్డాడు. అనంతరం అరంగేట్ర ప్లేయర్ షేక్ రషీద్ గురించి ప్రత్యేకంగా మాట్లాడాడు. ఈ మ్యాచ్ గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. దురదృష్టవశాత్తు ఈ మ్యాచ్ మాకు అనుకూలంగా సాగలేదు. ఈ విజయం మా జట్టుకు కావాల్సిన ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వనుంది. ఇదో కఠినమైన మ్యాచ్. విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ గెలుపు మాకు మూమెంటమ్‌గా మారుతుందని ఆశిస్తున్నా. గత మ్యాచ్‌ల్లో మేం తొలి 6 ఓవర్లలో సరిగ్గా బౌలింగ్ చేయలేకపోయాం. మిడిల్ ఓవర్లలో పుంజుకునేవాళ్లం. బ్యాటింగ్‌లో కూడా ఆశించిన ఆరంభాలను అందుకోలేకపోయాం. చెన్నై వికెట్ కావడంతోనే మేం విఫలమయ్యామనుకుంటా. మేం అతను మా జట్టులో కొనసాగుతున్నాడు. అతని ఆటలోని మెరుగుదలను మేం గమనించాం. ఈ ఏడాది అతను నెట్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఆశించిన ఫలితాలు రాకపోవడంతో బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు రవీంద్ర జడేజా(2/24), మతీష పతీరణ(2/45) రెండేసి వికెట్లు తీయగా.. ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్ చెరో వికెట్ పడగొట్టారు.అనంతరం చెన్నై సూపర్ కింగ్స్ 19.3 ఓవర్లలో 5 వికెట్లకు 168 పరుగులు చేసి



మెరుగైన వికెట్లపై అత్యుత్తమంగా రాణించాలి. బ్యాటర్లకు ఆత్మవిశ్వాసం ఇవ్వాలి. పవర్ ప్లేలో బౌలింగ్ చేసేందుకు మాకు ఎక్కువ బౌలర్లు కావాలి. పవర్ ప్లేలోనే రెండు ఓవర్లు బౌలింగ్ చేయించి అశ్విన్‌పై ఒత్తిడి పెట్టాం. అందుకే పవర్ ప్లేలో ఎక్కువగా బౌలింగ్ చేసే బౌలర్లు ఉండేలా జట్టులో మార్పులు చేశాం. ఈ మ్యాచ్‌లోని బౌలింగ్ అటాక్ బాగుంది. ఈ మ్యాచ్‌లో మా బౌలింగ్ విభాగం అద్భుతంగా రాణించింది. కానీ బ్యాటింగ్‌లో ఇంకాస్త మెరుగవ్వాల్సి ఉంది. షేక్ రషీద్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. గత కొన్నేళ్లుగా చేయాల్సిన అవసరం మాకు వచ్చింది. దాంతోనే షేక్ రషీద్‌కు అవకాశం దక్కింది. అతను అద్భుతంగా ఆడాడు. కానీ ఇది ఆరంభం మాత్రమే. ఇతర బ్యాటర్లలా కాకుండా అద్భుతమైన షాట్లతో ఆధిపత్యం చెలాయించే సామర్థ్యం అతనికి ఉంది.'అని ధోనీ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 166 పరుగులు చేసింది. రిషభ్ పంత్(49 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. చెన్నై బౌలర్లలో గెలుపొందింది. ధోనీ(11 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 26 నాటౌట్)తో పాటు శివమ్ దూబే(37 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43 నాటౌట్), రచిన్ రవీంద్ర(22 బంతుల్లో 5 ఫోర్లతో 37), అరంగేట్ర ప్లేయర్ షేక్ రషీద్(19 బంతుల్లో 6 ఫోర్లతో 27) రాణించారు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో రవి బిష్ణోయ్(2/18) రెండు వికెట్లు తీయగా.. దిగ్వేజ్ రతి, ఆవేశ్ ఖాన్, ఎయిడెన్ మార్క్‌రమ్ తలో వికెట్ తీసారు. సీఎస్‌కే ఓటమి ఖాయమనుకున్న పరిస్థితుల్లో ధోనీ దూకుడుగా ఆడి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

## వారితోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ టైటిల్ గెలవలేదు!

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎట్టకేలకు మరో విజయాన్నందుకుంది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించిన సన్‌రైజర్స్.. ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. పంజాబ్ కింగ్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ విధ్వంసకర శతకంతో విజయాన్నందుకుంది. ఈ మ్యాచ్‌లో గెలిచినా.. సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ చేరుతుందని ఆ ఫ్యాన్స్ గట్టిగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. బ్యాటింగ్ విభాగం పటిష్టంగా ఉన్నా.. ఆరెంజ్ ఆర్మీ బౌలింగ్ విభాగం తేలిపోతుంది.కెప్టెన్ ప్యాట్ కమిన్స్, టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ.. ఐపీఎల్ స్పెషలిస్ట్ పేసర్ హర్షల్ పటేల్ వంటి కత్తిలాంటి బౌలర్లు ఉన్నా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ మాత్రం తీసకట్టుగానే ఉంది. ఒకప్పుడు సన్‌రైజర్స్ బౌలింగ్ బలంతోనే మ్యాచ్‌లు గెలిచేది. కానీ ఈ సీజన్‌లో ఆరెంజ్ ఆర్మీ బౌలర్లపై ప్రత్యర్థి బ్యాటర్లు చెలరేగుతున్నారు.పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో స్టార్ పేసర్ అయిన మహమ్మద్ షమీ ధారళంగా పరుగులిచ్చాడు. 4 ఓవర్లు బౌలింగ్ చేసి 75 పరుగులు సమర్పించుకొని అత్యంత చెత్త రికార్డ్ మూటగట్టుకున్నాడు. బ్యాటింగ్ వికెట్‌పై బౌలింగ్ చేయడం కష్టమే. కానీ కాస్త తెలివిగా బౌలింగ్ చేసి బ్యాటర్లను కట్టడి చేయవచ్చు. భువనేశ్వర్ కుమార్, జస్‌ప్రీత్ బుమ్రా వంటి బౌలర్లు ఎన్నో ఏళ్లుగా తెలివిగా బంతులేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తున్నారు.

షమీ కూడా తన బౌలింగ్‌లో వేరియేషన్స్ చూపించాలి. స్లోయర్ బాల్స్, ఆఫ్ కట్టర్స్, బౌన్సర్లు, యార్కర్లు సరైన సమయంలో వేస్తే ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయవచ్చు. అయితే షమీ వైఫల్యం.. కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. క్రికెట్‌లో ఓ బౌలర్ల మధ్య సమన్వయం ఉంటేనే వికెట్లు దక్కుతాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రా నిప్పులు చెలరేగితే.. షమీకి వికెట్లు దక్కేవి. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున షమీ తేలిపోతున్నాడు. దాంతో కమిన్స్ కూడా బలవుతున్నాడు. 6 మ్యాచ్‌ల్లో షమీ ఐదు వికెట్లు తీయగా.. కమిన్స్ 4 వికెట్లే పడగొట్టాడు. తొలి రెండు మ్యాచ్‌లు ఆడిన ఆడమ్ జంపా తేలిపోయాడు. హర్షల్ పటేల్ ఒక్కడే పర్వాలేదనిపిస్తున్నాడు. ధారళంగా పరుగులిచ్చినా.. టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. యువ స్పిన్నర్ జీషాన్ అన్సారీ పర్వాలేదనిపిస్తున్నాడు. సిమర్జిత్ సింగ్, కుశాల్ మెండీస్ తమపై ఉంచిన నమ్మకాన్నినిలబెట్టుకోలేకపోయారు. ఇషాన్ మలింగా తన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు.సన్‌రైజర్స్ హైదరాబాద్ టైటిల్ గెలవాలంటే సమష్టి ప్రదర్శన కనబర్చాలి. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో మెరుగ్గా రాణిస్తేనే విజయాలు దక్కుతాయి. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంకా 8 లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో కనీసం 6-7 మ్యాచ్‌లు సన్‌రైజర్స్ గెలిస్తేనే ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కుతుంది. లేదంటే ఇంటిదారి పట్టాల్సి వస్తోంది.



## పాకిస్థాన్ లీగ్‌లో సెంచరీ హీరోకు హెయిర్ డ్రయర్

పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్ జేమ్స్ వీన్స్‌కు వింత అనుభవం ఎదురైంది. ప్రత్యర్థిపై సెంచరీ సాధించి జట్టును గెలిపించిన వీన్స్‌కు ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా అతడికి ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ హెయిర్ డ్రయర్ బహుమతిగా ఇచ్చింది. దీంతో సోషల్ మీడియాలో పీఎల్‌ఎల్‌పై ట్రోల్స్ షురూ అయ్యాయి. ఇంత దానికి ఇంకా ఐపీఎల్‌తో పోల్చుకోవడం ఎందుకని? నెటిజన్లు సెటైర్లు పేలుస్తున్నారు.పీఎస్ఎల్ 2025లో భాగంగా రీసెంట్‌గా ముల్తాన్ సుల్తాన్- కరాచీ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ముల్తాన్ నిర్దేశించిన 235 పరుగుల



లక్ష్యాన్ని కరాచీ 19.2 ఓవర్లలోనే ఛేదించి 4 వికెట్ల తేడాతో నెగ్గింది. ఛేదనలో కరాచీ ప్లేయర్ వీన్స్ (43 బంతుల్లోనే 101 పరుగులు) సూపర్ సెంచరీతో అదరగొట్టారు. దీంతో అతడికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. అయితే మ్యాచ్ అనంతరం వీన్స్ సెంచరీ ప్రదర్శనను మేనేజ్‌మెంట్ ప్రశంసించింది. డ్రెస్సింగ్ రూమ్‌లో వీన్స్‌కు 'మోస్ట్ రిలయబుల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అనే పేరుతో హెయిర్ డ్రయర్ గిఫ్ట్‌గా ఇచ్చింది. దీంతో వీన్స్ షాకయ్యాడు. అతడి సహచర ఆటగాళ్లంతా ఒక్కసారిగా నవ్వుకున్నారు. ఈ వీడియోను స్వయంగా కరాచీ ఫ్రాంచైజీ తమ అఫీషియల్ సోషల్ మీడియాలో అకౌంట్‌లో షేర్ చేసింది.ఈ వీడియో వైరల్ అవ్వడంతో నెటిజన్లు పీఎస్ఎల్‌ను ఫుల్ ట్రోల్ చేస్తున్నారు. 'వర్షం వల్ల పిచ్ తడిసిపోతే, ఆ డ్రయర్‌తో ఆరబెట్టండి', 'నెక్స్ట్ వాటర్ బాటిల్ ఇవ్వండి', 'ప్లేయర్లకు గిఫ్ట్‌లు ఇవ్వలేరు కానీ ఐపీఎల్‌లో పోలికా?', 'స్కూళ్లో చిన్న పిల్లలకు ఆటల్లో గెలిస్తే అంతకంటే మంచి గిఫ్ట్ ఇస్తారు' అంటూ మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు. అంతేకాకుండా మ్యాచ్ జరుగుతుండగా మైదానంలో ఓ బైక్‌ను గిఫ్ట్ స్పాట్‌లో ఉంచారు. దీంతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచిన ప్లేయర్‌కు బైక్ ఇస్తారేమో అంటూ చర్చజరుగుతుంది. అలాగే ఈ టోర్నీకి ఆదరణ అంతంతమాత్రంగానే ఉంది. స్టేడియాలు దాదాపు సగం ఖాళీగానే ఉంటున్నాయి.

## ఓదెల 2'సరికొత్త విజువల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. సోల్ వర్సెస్ సూపర్ నేచురల్ పవర్స్ కథ డెఫినెట్ గా అందరికీ కనెక్ట్ అవుతుంది: డైరెక్టర్ సంపత్ నంది

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ క్రియేటర్ సంపత్ నంది విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

ఓదెల 2 ఐడియా ఎప్పుడు స్టార్ట్ అయింది?
-పార్ట్ వన్ చేసినప్పుడు సీక్వెల్ చేయాలనే ఆలోచన లేదు. ఏదైనా అవకాశం ఉంటే చేయొచ్చు కదా అని చివర్లో ఒక లీడ్ ఇచ్చాం. పార్ట్ వన్ తెలుగులో చాలా పెద్ద సక్సెస్ అయింది. ఆహా వారు తమిళ్ రేట్స్ కూడా కొనుక్కున్నారు. దీన్ని హిందీలో రీమేక్ చేయాలనే ప్రతిపాదన వచ్చింది. డైరెక్టర్ అశోక్ ఈ సినిమాకి సీక్వెల్ ఎందుకు రాయకూడదు అని అడిగారు. ఒకసారి భీమ్స్ తో మ్యూజిక్ సిట్టింగ్స్ కి వెళ్లాను. అప్పుడు ఆ మ్యూజిక్ సిటింగ్స్ అవ్వలేదు కానీ ఈ సీక్వెల్ ఆలోచన అక్కడే క్రియేట్ అయింది.

-ఫస్ట్ పార్ట్ లో హెబ్బా పటేల్ చేసిన రాధ క్యారెక్టర్ హైలెట్ అయింది. సెకండ్ పార్ట్ లో కూడా ఒక ఫిమేల్ క్యారెక్టర్ బలంగా ఉంటే బాగుంటుందని అనుకున్నాం. ఫస్ట్ పార్ట్ లో ఒక దుష్ట శక్తిని అంతం అవుతుంది. దాని ఆత్మని కంట్రోల్ చేయాలంటే మరో శక్తి కావాలి. శివశక్తి లాంటి క్యారెక్టర్ వస్తే ఎలా ఉంటుందని ఆలోచన పుట్టింది. తమన్నా గారితో ఇంతకుముందే రెండు సినిమాలు పనిచేశాను. తను చాలా మంచి పెర్ఫార్మర్ ఈ క్యారెక్టర్ కి తను యాప్ట్ ఉంటుందని చెప్పాను. తనకి కూడా చాలా నచ్చింది.

-ఈ సినిమా గురించి సింపుల్ గా చెప్పాలంటే సోల్ వర్సెస్ సూపర్ నేచురల్ పవర్స్. ఆత్మ వర్సెస్ పరమాత్మ. నేను శివశక్తి లాంటి క్యారెక్టర్లు మా ఊరి ప్రాంతాల్లో మా చుట్టుపక్కల ప్రాంతాల్లో చూశాను. మా నాన్నమ్మ శివశక్తిగా ఉండేవారు. చిన్నప్పుడు తనకి పూనకం రావడం నేను చూశాను. తెలిసి తెలియని వయసులో కామెడీ కూడా చేసుకునే వాళ్ళం. నానమ్మ ఆ చుట్టుపక్కల చాలా పాపులర్. ఎవరికైనా కష్టం వస్తే వచ్చి చెప్పుకునే వాళ్ళు. ఆ విజువల్స్ అన్ని నాకు గుర్తున్నాయి. అది స్క్రీన్ కి కొత్తగా ఉంటుందని భావించాను. శివశక్తులు నాగసాధువులుగా మారతారని శివాలయాలను పునరుద్ధరణ చేస్తారని ఇలా చాలా సమాచారం తెలిసింది. అలా నాగసాధు క్యారెక్టర్ పుట్టింది.

తమన్నా గారి నాగసాధు లుక్ కోసం ఎలాంటి ప్రయత్నాలు చేశారు?
-మొదట మూడు లుక్స్ ట్రై చేసాం. తమన్నా గారు చాలా ఫెయిర్ గా ఉంటారు. నాగ సాధులు ఎండల్లో వుంటారు. ఆ స్కిన్ టోన్ వేరుగా ఉంటుంది. ఎన్ని మేకప్ లు ట్రై చేసిన ఫేక్ గా అనిపించేది. నాగ సాధువుల్లో ఫారినర్స్ కూడా ఉన్నారు. తమన్నా గారు ఎండల్లో వుంటే పింకిష్ గా మారతారు. అసలు మేకప్ లేకుండానే చేద్దామని అనుకున్నాం. డిజైనర్ నేతలుల్లా గారికి ఈ విషయం చెప్పాను. నేను రిఫరెన్స్ గా తీసుకున్న కాస్ట్యూమ్స్ అన్ని పంపించాను. ఆవిడ ఒక రెండు డిజైన్స్ వేశారు. ఫైనల్ గా ఇప్పుడు చూస్తున్న లుక్ ని ఓకే చేసాం. ఈ లుక్ ని ప్రిపేర్ చేయడానికి చాలా టైం పట్టింది. లుక్ కోసం చాలా జాగ్రత్తలు తీసుకున్నాం.

-ఈ సినిమా కోసం తమన్నా గారు ఎండలో చెప్పులు లేకుండా నటించారు. కంప్లీట్ శాకాహారిగా మారిపోయారు. తమన్న గారు స్పిర్చ్యువల్ జర్నీలో ఉన్నారు కాబట్టే ఇలాంటి క్యారెక్టర్ చేయగలిగారని నేను భావిస్తున్నాను. తను ఈ క్యారెక్టర్ ని ఎఫర్ట్ లెస్ గా పెర్ఫార్మ్ చేశారు.

ఈ సినిమా గ్రాఫిక్స్ విషయంలో హ్యాపీగా ఉన్నారా?
వెరీ హ్యాపీ. ఇండియన్ సూపర్ స్టార్ సినిమాల్లో ఉండే క్వాలిటీ గ్రాఫిక్స్ ఈ సినిమాలో ఉన్నాయి. దాదాపు 150 మంది వీఎఫ్ఎక్స్ నిపుణులు గత ఆరు నెలలుగా ఈ సినిమా కోసం వర్క్ చేస్తున్నారు.

అజినీస్ లోక్ నాథ్ మ్యూజిక్ గురించి?
-ఈ కథ అనుకున్న వెంటనే ఫైనల్ చేసిన ఫస్ట్ టెక్నీషియన్ అజినీష్. దానికి కారణం కాంతార. ఈ సినిమాలో బ్యాగ్రౌండ్ స్కోరు ఎక్స్ట్రార్డినరీగా ఉంటుంది. ఈ సినిమాకి బిగ్గెస్ట్ బ్లెస్సింగ్ అజినీస్ మ్యూజిక్.

డైరెక్టర్ అశోక్ గురించి ?
-అశోక్ నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. ఆయన్ని డైరెక్టర్ చేయాలనే ఓదెల సినిమా తీయడం జరిగింది. ఇప్పుడు ఈ సినిమా కూడా చాలా అద్భుతంగా తీశాడు.

హెబ్బా పటేల్ గారి క్యారెక్టర్ సెకండ్ పార్ట్ లో ఎలా ఉంటుంది?
-సెకండ్ పార్ట్ లో హెబ్బా క్యారెక్టర్ ఉంది. సెకండ్ హాఫ్ లో చాలా పెద్ద ఎపిసోడ్ చాలా క్రూషియల్ గా ఉంటుంది.

ఇలాంటి కథ రాయాలని ఆలోచన మీకు ఎప్పటినుంచి ఉంది?
-ఇలాంటి కథ రాస్తానని నేను అనుకోలేదు. రచ్చ, బెంగాల్ టైగర్, గౌతమ్ నంద ఇలాంటి కథలు చేసుకుంటూ వెళుతున్నాను రెండు మూడేళ్ల క్రితం నాకు ఇంత అవగాహన కూడా లేదు. నా వైఫ్ ఇంట్లో శివలింగాన్ని ప్రతిష్ట చేసుకొని ఎనిమిది ఏళ్ళు అవుతుంది. తను ఎప్పుడు పూజలు చేస్తూ ఉంటుంది. కొన్ని పుస్తకాలు కూడా చదివాను. అవన్నీ సబ్కాన్షియస్ మైండ్ లో ఉన్నాయేమో ఈ సినిమా రూపంలో బయటికి వచ్చాయి.



ప్రొడ్యూసర్ మధు గారి గురించి?
ఆయన చాలా పాషన్ వున్న నిర్మాత. ఏదైనా ఆలోచన చెప్పినప్పుడు నచ్చితే వెంటనే చేస్తాం అని అంటారు. ఈ సినిమాని కాశీలో లాంచ్ చేద్దామని చెప్పాను. మరో ఆలోచన లేకుండా ఖర్చు గురించి ఆలోచించకుండా లాంచ్ చేశారు. అలాగే కుంభమేళాలో టీజర్ లాంచ్ చేయడం ఆయన ఫ్యాషన్ తోనే సాధ్యపడింది. ఒక సంకల్ప బలంతో ఈ సినిమా చేయడం జరిగింది.

ట్రైలర్లో అరుంధతి పశుపతి ఛాయలు కనిపించాయి?
ట్రైలర్లో అలా అనిపించవచ్చేమో కానీ సినిమాలో చూసుకుంటే అరుంధతికి ఈ సినిమాకి పోలిక లేదు. ఈ రెండు కూడా దేనికవే ప్రత్యేకమైన సినిమాలు. ఇది ఒక ప్రేతాత్మకి పంచాక్షరి మంత్రానికి మధ్య జరిగే యుద్ధం.

– ఈ సినిమాలో విజువల్స్ అన్ని చాలా కొత్తగా ఉంటాయి. ఆడియన్స్ కి చాలా కొత్త ఎక్స్పీరియన్స్ ఉంటుంది.

వశిష్ట సింహ గురించి?
వశిష్ట వాయిస్ చాలా బాగుంటుంది. పార్ట్ వన్ లో ఆయన వాయిస్ వినే క్యారెక్టర్ కి డబ్బింగ్ చెప్పమని చెప్పాను. ఈ సినిమాలో కూడా తన పెర్ఫార్మన్స్ చాలా అద్భుతంగా ఉంటుంది.

ఈ సినిమాకి మూడో భాగం ప్లాన్ చేస్తున్నారా
ఇలాంటి సినిమాలకి మనం ఏది ప్లాన్ చేయలేం. అవన్నీ కూడా దేవుడు ప్లాన్ చేయాలనే భావిస్తాను. ఇది ఆ కాలభైరవుడే రాయించాడనే భావిస్తున్నాను.

శర్వానంద్ గారితో చేయబోతున్న సినిమా ఎలా ఉంటుంది?
అది రియల్ ఇన్సిడెంట్స్ నీ ఆధారంగా చేసుకుని చేస్తున్న సినిమా. మహారాష్ట్ర ఆదిలాబాద్ బోర్డర్లో ఒక విలేజ్ ఉంది. ఆ విలేజ్ లో జరిగిన కొన్ని సంఘటనలు దాన్ని ఫిక్షన్ గా మార్చి చేస్తున్నాం. 1960లో జరిగిన కథ.

## 2025 ఏప్రిల్ 17న భారత్ లో విడుదలవుతున్న పాడింగ్టన్ ఇన్ పెరూ తాజా ట్రైలర్‌ను చూడండి

మరిన్ని మిస్టరీలు మరియు మరిన్ని మార్మలేడ్లు – అందరికీ ఇష్టమైన ఎలుగుబంటి తిరిగి వచ్చింది.
'పాడింగ్టన్ ఇన్ పెరూ' తాజా ట్రైలర్‌లో అందరికీ ఇష్టమైన ఎలుగుబంటి పెరూ అడవుల గుండా తన గొప్ప సాహసయాత్రకు బయలుదేరినట్లు కనిపిస్తుంది. ఈ ప్రసిద్ధ కుటుంబ వినోదం యొక్క మూడవ భాగం సాహసం మరియు రహస్యాలతో నిండి ఉంది, ప్రేమగల ఎలుగుబంటి అత్త లూసీ మరియు ఎల్ డొరాడోలను వెతుకుతూ ప్రమాదకరమైన అడవులు, అస్థిర నదులు మరియు పురాతన శిథిలాల గుండా ప్రయాణిస్తుంది.పాడింగ్టన్ ఇన్ పెరూను డౌగల్ విల్సన్ దర్శకత్వం వహించారు మరియు మార్క్ బర్టన్, జాన్ ఫోస్టర్ మరియు జేమ్స్ లామోంట్ రాశారు. ఈ చిత్రంలో హ్యూ బోన్నెవిల్లే, ఎమిలీ మోర్టిమర్, జూలీ వాల్టర్స్, జిమ్ బ్రాడ్‌బెంట్, ఇమెల్డా స్టౌంటన్ మరియు కార్లా టౌస్ నటించగా, ఒలివియా కోల్మన్ మరియు ఆంటోనియో బాండెరాస్ మరియు బెన్ విన్షా పాడింగ్టన్ గాత్రదానం చేశారు.సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్మెంట్ ఇండియా 2025 ఏప్రిల్ 17న భారతీయ సినిమా థియేటర్లలో పాడింగ్టన్ ఇన్ పెరూను ప్రత్యేకంగా విడుదల చేస్తుంది.



## లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ 'దండోరా' మూవీ సెకండ్ షెడ్యూల్లో పాల్గొన్న విలక్షణ నటి బిందు మాధవి

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం 'కలర్ ఫోటో'..బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ప్రస్తుతం సినిమా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. 25రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో విలక్షణ పాత్రలతో హీరోయిన్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న బిందు మాధవి భాగమయ్యారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ఎమోషనల్ టచ్‌తో ఉంటూ ఆలోచింప చేసేలా ఆమె పాత్ర ఉంటుంది. ఇప్పటికే ఈ షెడ్యూల్‌లో వెర్సటైల్ యాక్టర్ శివాజీ పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బిందు మాధవి కూడా జాయిన్ కావటం విశేషం.




ఫస్ట్ బీట్ వీడియోతో అంచనాలు పెంచుకున్న దండోరా సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో తెరకెక్కుతోంది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు, బిందు మాధవి, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు..ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రఫీ, సృజన అడుసుమిల్లి ఎడిటింగ్, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్, రేఖ బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్, ఎడ్వర్డ్ పేరజీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, అనీష్ మరిశెట్టి కో ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.

## మాస్ మహారాజా రవితేజ 'మాస్ జాతర' చిత్రం నుంచి మొదటి గీతం 'తు మేరా లవర్' విడుదల

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'తు మేరా లవర్'ను విడుదల చేశారు.

ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన 'తు మేరా లవర్' గీతం కోసం ప్రేక్షకులు



ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీతో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు.

సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'తు మేరా లవర్' గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇడియట్'లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ "చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే" పాటకు ట్రిబ్యూట్ గా మలిచిన 'తు మేరా లవర్' అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సు(AI) ని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు. రవితేజ శైలి ప్రత్యేక డ్యాన్స్ స్టెప్పులు, శ్రీలీల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.
దర్శకుడు భాను బోగవరపు రవితేజ అభిమానులతో పాటు, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా 'మాస్ జాతర'ను మలుస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విధు అయ్యన్న తన ప్రభావవంతమైన విజువల్స్ తో పాటకి తగ్గట్టుగా మాస్ వైబ్‌ను అద్భుతంగా చూపించారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు.

రవితేజ నుంచి అభిమానులు, ప్రేక్షకులు కోరుకునే విధంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా 'మాస్ జాతర' రూపొందుతోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

## అట్లాంటా ఉగాది ఉత్సవాల్లో హీరోయిన్ జో శర్మ

- అట్లాంటా మహానగరంలో ఘనంగా ఉగాది వేడుక
- తెలుగు అసోసియేషన్ ఆఫ్ మెట్రో అట్లాంటా వేదిక
- సెలబ్రిటీ గెస్టుగా పాల్గొన్న M4M హీరోయిన్ జో శర్మ

తెలుగు వారి తొలి పండగ ఉగాది అమెరికాలో ఘనంగా జరిగింది. అట్లాంటాలోని డెన్మార్క్ హైస్కూల్ ప్రాంగణంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ మెట్రో అట్లాంటా (TAMA) ఆధ్వర్యంలో జరిగిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో M4M (Motive For Murder) మూవీ హీరోయిన్ జో శర్మ సెలబ్రిటీ గెస్టుగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఈ వేదికపై జో శర్మను TAMA అసోసియేషన్ సభ్యులు సన్మానించారు.

ఈ సందర్భంగా M4M (Motive For Murder) మూవీ హీరోయిన్ జో శర్మ మాట్లాడుతూ.. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ మెట్రో అట్లాంటా (TAMA) సంస్థ నిర్వాహకులు జరిపిన ఈ వేడుకలకు నన్ను సెలబ్రిటీ గెస్టుగా ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు. అచ్చమైన తెలుగు సంస్కృతి ఇక్కడ ఆవిష్కృతమైంది. బంతి భోజనాలు పెట్టడం ఎంతో ఆనందమేసింది. 30 రకాల తెలుగు వారి రుచికరమైన వంటకాలతో అరిటాకులో భోజనం వడ్డించడం ఎంతో సంతృప్తి అనిపించింది. కొండపల్లి నుంచి కళాకారుల స్వహస్తాలతో తయారు చేసిన, గ్రామీణ వాతావరణాన్ని ప్రతి బింబించే విధంగా ఉన్న మెమోంటోలను అందించారు. TAMA అధ్యక్షుడు రూపేంద్ర వేములపల్లి గారికి, చైర్మన్ రాఘవ తడవర్తి గారికి, TAMA సంస్థలోని ప్రతి మెంబర్‌కి పేరు పేరున కృతజ్ఞతలు" అని తెలిపారు.

ఈ వేడుకలో జో శర్మతో పాటు కమీషనర్ టాడ్ లెవంట్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, దుగ్గిరెడ్డి, స్పాన్సర్స్, TAMA సభ్యులు, వందలాది ఎన్నారై కుటుంబాలు పాల్గొని విజయవంతం చేశారు. తెలుగు ఎన్నారైల ఆటాపాటల మధ్య, ఆనందోత్సహాల మధ్య జరిగిన ఈ వేడుక సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.



## అర్జున్ S/O వైజయంతి అందరికీ కనెక్ట్ అయ్యే మంచి ఎమోషనల్ యాక్షన్ ఫిల్మ్. ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది: డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. 'అర్జున్ S/O వైజయంతి' టీజర్, ట్రైలర్, సాంగ్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఆలోచన ఎలా వచ్చింది? కళ్యాణ్ రామ్ గారిని ఎలా అప్రోచ్ అయ్యారు?
-కళ్యాణ్ రామ్ గారితో సినిమా చేయాలని ప్రొడ్యూసర్స్ అనుకున్నారు. అప్పటికే కళ్యాణ్ రామ్ గారు డెవిల్ అమిగోస్ లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేసి ఉన్నారు. ముందుగా మాస్ సినిమా చేద్దామని ఫిక్స్ అయ్యాము. మాస్ జోనర్ లో హీరో క్యారెక్టర్ ని తయారు చేశాను. తర్వాత ఒక పవర్ఫుల్ మదర్ క్యారెక్టర్ ని అనుకున్నాం. ఈ మదర్ వైజయంతి లాంటి పవర్ఫుల్ క్యారెక్టర్ అయితే బాగుంటుందని అనుకున్నాం. ముందు హీరో గారికి చెప్పాం. ఆయన చేద్దాం అన్నారు కానీ విజయశాంతి గారు ఒప్పుకుంటేనే చేద్దాం అని క్లియర్ గా చెప్పారు. విజయశాంతి గారికి కథ చెప్పాం. మేడం చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. చిన్న కరెక్షన్స్ చెప్పారు. ఆ మార్పులు చేసిన తర్వాత సెట్స్ మీద తీసుకువెళ్లాం.

ఇందులో మెయిన్ కాన్ ఫ్లిక్ట్ ఏమిటి ?
– హీరో క్యారెక్టర్ అండ్ మదర్ క్యారెక్టర్ ఎవరి ఐడియాలజీలో వాళ్ళు కరెక్ట్ గా ఉంటారు. అక్కడి నుంచే కాన్ ఫ్లిక్ట్ క్రియేట్ అవుతుంది. ఈ రెండు పవర్ ఫుల్ క్యారెక్టర్స్.

-విజయశాంతి గారు ఫైట్ సీక్వెన్స్ చాలా అద్భుతంగా చేశారు. విజయశాంతి గారు కథ విన్నప్పుడే తాను ఫైట్స్ కి సిద్ధమని చెప్పారు.

మీరు రాజా చెయ్యి వేస్తే సినిమా చేశారు ఆ



తర్వాత ఇంత గ్యాప్ రావడానికి కారణం?
– కథలు ఓకే అయ్యాయి. ఒక పెద్ద హీరో సినిమాకి అడ్వాన్స్ లు ఇచ్చి కూడా తర్వాత కొన్ని కారణాల వల్ల ఆగాం. అలాగే యువీ క్రియేషన్ లో ఒక కథ కోసం మూడేళ్లు పాటు కూర్చున్నాం. అది నెక్స్ట్ చేయబోతున్నాం. అలాగే అనిల్ సుంకర బ్యానర్ లో ఏడాదిన్నర పాటు ఒక కథ మీద వర్క్ చేయడం జరిగింది. ఎప్పుడు స్టార్ట్ అయినా పెద్ద సినిమాలౌతాయి.

ఈ సినిమా క్లైమాక్స్ గురించి చాలా గొప్పగా చెబుతున్నారు అది ఎలా ఉండబోతుంది?
-మదర్ కోసం ఎంత త్యాగం చేయొచ్చు అది ఆడియన్స్ చూస్తారు. చాలా ఎమోషనల్ గా ఉంటుంది.

సినిమా బిజినెస్ ఎలా ఉంది ?
-చాలా బాగుంది. ప్రొడ్యూసర్స్ చాలా హ్యాపీగా ఉన్నారు. సినిమాకి చాలా మంచి బజ్ ఉంది .

ఎన్టీఆర్ గారు కళ్యాణ్ అన్న కాలర్ ఎగరేస్తాడు అని చెప్పారు ఆ నమ్మకం ఎలా వచ్చింది ?
-ఎన్టీఆర్ గారు సినిమా చూశారు. చూసిన తర్వాత వచ్చిన కాన్ఫిడెన్స్ అది.

సాయి మంజ్రేకర్ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?
-ఎమోషనల్ యాక్షన్ ఫిలిం ఇది. అలాంటి సీరియస్ ఫిలిం లో కాస్త కూల్ బ్రీజా ఉండే క్యారెక్టర్ తనది. తన కరెక్ట్ కి ఒక ఇంపార్టెన్స్ ఉంది.

ఎన్ని ఫైట్స్ ఉన్నాయి ? ఎలా డిజైన్ చేశారు ?
-విజయశాంతి గారి ఫస్ట్ యాక్షన్ సీక్వెన్స్ పృథ్వి మాస్టర్ చేశారు. రామకృష్ణ మాస్టారు ఇంటర్వెల్, క్లైమాక్స్ రెండు ఫైట్లు చేశారు పీటర్ మాస్టర్ హీరో ఇంట్రడక్షన్ క్లైమాక్స్ ఫైట్ చేశారు. విలన్ సీక్వెన్స్ రెండు రఘువరణ్ మాస్టర్ చేశారు. ఫైట్లన్నీ చాలా అద్భుతంగా వుంటాయి.

విజయశాంతి గారు కథని ఒప్పుకున్న తర్వాత కచ్చితంగా మీ మీద ఒక బాధ్యత, అదే సమయంలో భయం కూడా ఉంటుంది కదా?
-భయం ఏమి లేదండి. కాన్ఫిడెంట్ గా గా చెప్పాం. కాన్ఫిడెన్స్ గా చేశాం. నిజానికి విజయశాంతి గారిని నేనే ఇబ్బంది పెట్టాను. ఇందులో ఒక ఫారెస్ట్ సీక్వెన్స్ ఉంది. ఆ సీన్లో ఓ రెండు గంటల పాటు అడవిలోని బురదలో అలాగే ఉండిపోయారు. షాట్ పూర్తి అయ్యేవరకు అలాగే బురదలో పడుకున్నారు. ఆ సీన్ ఫినిష్ చేసి కార్వాన్ లోకి వెళ్ళిన తర్వాత మేడం గారికి ఫుల్ గా జ్వరం వచ్చింది. చేయి వణుకుతుంది. జ్వరం ఉన్నప్పటికీ కూడా ఆ సీన్ అయ్యేవరకు అక్కడ నుంచి కదల్లేదు. అంతా డెడికేటెడ్ గా వర్క్ చేశారు. మేడం గారి సీనియార్టీ ఈ సినిమాకి చాలా హెల్ప్ అయ్యింది. ఆవిడ పర్ఫామెన్స్ చూసిన తర్వాత చాలా చోట్ల నాకు గూస్ బంప్స్ వచ్చాయి. వేరే లెవల్లో పెర్ఫార్మన్స్ చేశారు. కళ్యాణ్ రామ్ గారు విజయశాంతి గారు పోటీపడి యాక్ట్ చేశారు.

ప్రొడ్యూసర్స్ సపోర్ట్ ఎలా ఉంది?
-ప్రొడ్యూసర్ చాలా సపోర్ట్ చేశారు. ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని తీశారు. ఎక్కడ వెనకడుగు వేయలేదు. అన్ని విధాలుగా సపోర్ట్ చేశారు.

అజినీస్ గారి మ్యూజిక్ గురించి?
-రెండు సాంగ్స్ చాలా బాగున్నాయి. రీ రికార్డింగ్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. కళ్యాణ్ రామ్ గారికి విజయశాంతి గారికి విలన్ కి ప్రతి క్యారెక్టర్ కి ఒక డిఫరెంట్ సౌండ్ ట్రాక్ ని క్రియేట్ చేశారు.

కళ్యాణ్ రామ్ గారి స్ట్రెంత్ ఏంటి ?
-ఆయన బలం ఎమోషన్. ఎమోషన్ ని అదరగొట్టేస్తారు.

ఈ కథలో మెయిన్ ఎమోషన్ ఏమిటి?
-తల్లితండ్రులు మన బర్త్ డే ని ఒక సెలబ్రేషన్స్ లా చేస్తారు. తల్లిదండ్రుల బర్త్ డే ని మనం సెలబ్రేట్ చేయడం ఒక ఎమోషన్. అదే ఈ సినిమాలో చెప్పాలనుకున్నాను.

కళ్యాణ్ రామ్ గారు, ఎన్టీఆర్ గారి ఫాన్స్ ఈ సినిమా నుంచి ఎలాంటి ఎలిమెంట్స్ ఎక్స్పెక్ట్ చేయొచ్చు?
-అద్భుతమైన ఎమోషన్ ఉన్న సినిమా ఇది. అభిమానులు మంచి ఎమోషన్ ని ఆశించవచ్చు.

మీ బలం ఏమిటి?
-ఎమోషన్ నా బలం. నేను నెక్స్ట్ చేయబోయే సినిమాలు కూడా ఎమోషనల్ గానే ఉంటాయి.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756